నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
1
బుధవారం | మార్చి 26, 2025 | www.navatelangana.com

సమీకృత కలెక్టరేట్ నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి : కలెక్టర్



నవతెలంగాణ-వరంగల్

సమీకృత కలెక్టరేట్ నిర్మాణ పనుల్లో వేగం పెంచి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. మంగళవారం వరంగల్ నగరంలోని పాత ఆజంజాహి మిల్స్ గ్రౌండ్‌లో నిర్మిస్తున్న కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలిసి పనుల పురోగతిని బ్లూ ప్రింట్ మ్యాప్ ప్రకారం పరిశీలించారు. సంబంధిత కాంట్రాక్టర్, ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకోగా, భవన స్ట్రక్చర్, బ్రిక్స్ వర్క్, సివిల్ వర్క్స్ ఫ్లోరింగ్ దాదాపు 60 శాతం పనులు పూర్తయ్యాయని, ఫినిషింగ్ పనులు పూర్తి చేయాల్సి ఉందని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. పురోగతిని రోజువారీగా అందించాలని సూచించారు. పనులను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వేగవంతంగా చేపట్టి 2025 సెప్టెంబర్ చివరి నాటికి పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈకార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, ఆర్‌డీవో సత్యపాల్‌రెడ్డి, జిల్లా రోడ్ల భవనాల అధికారి రమేష్, డీఈ శ్రీధర్, కలెక్టరేట్ అడ్మిని స్ట్రేటివ్ ఆఫీసర్ విశ్వ ప్రసాద్, ఏఈ శ్రీకాంత్, తహసీల్దార్ ఇక్బాల్ పాల్గొన్నారు.



ఆశాల పట్ల ప్రభుత్వ నిర్బంధాన్ని ఆపాలి

- ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాసు మాధవి

నవతెలంగాణ-వరంగల్

ఈనెల 24న రాష్ట్ర ప్రభుత్వం తమకు ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ఫిక్స్‌డ్ వేతనం రూ 18 వేలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఎఎన్ఎం ట్రైనింగ్ చేసిన ఆశాలకు పదో న్నతులు కల్పించాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని పనిభారం తగ్గించాలని డిమాండ్ చేస్తూ చలో హైదరాబాద్ కార్యక్రమానికి బయలు దేరిన ఆశాలను అర్ధ రాత్రిళ్ల అరెస్టు చేయడం, గృహ నిర్బంధించడాన్ని ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాసు మాధవి, వరంగల్ సీఐటీయూ జిల్లా సెక్రటరీ ముక్కెర రామస్వామిలు తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం వరంగల్ జిల్లా గీసుగొండ మండలంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా కాసు మాధవి, ముక్కెర రామ స్వామిలు మాట్లాడుతూ ఆశా కార్మికులు ఫిక్స్‌డ్ వేతనం, పని భద్రత, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పని భారం తగ్గించాలని, తదితర సమస్యలు పరిష్కరించాలని గత కొంతకాలంగా ఆందోళన చేస్తూ ప్రశాంతంగా ధర్నాకు వెళ్తుంటే మహిళలని కూడా చూడకుండా అమాయక ఆశాలమీద అర్ధరాత్రిళ్ల అక్రమంగా అరెస్టులు చేసి నిర్బంధించి కాపాడవల్సిన ప్రభుత్వమే అమాయక ఆశా కార్మికుల పట్ల దమనకాండ ప్రదర్శించిందన్నారు. అరెస్టలను ఛేదించుకొని హైదరాబాదుకు బయలుదేరిన ఆశల మీద కర్కషంగా వ్యవహరించడం ప్రభుత్వానికి సరికాదని, ఇది కార్మికులు హక్కులను హరించడమేనని వెంటనే ప్రభుత్వం తన పద్ధతి మార్చుకొని ఇచ్చిన హామీ మేరకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18 వేలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత తదితర సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు చిన్నగారి రాణి, వజ్ర, రజిత, మరియా, అరుణ, జ్యోతి, అమల, మాధవి, రమాదేవి, స్వప్న, రాజేశ్వరి, కొమురమ్మ సుశీలలు పాల్గొన్నారు.



ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలి

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ బి.సాంబశివరావు

నవతెలంగాణ-ఖానాపురం

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు అందుబాటులో ఉండి ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.సాంబశివరావు అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా పీసీపీఎన్ డీటీ స్కానింగ్ కేంద్రాలను పరిశీలించారు. వైద్యశాలలో నిర్వహిస్తున్న రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే క్రమశిక్షణ చర్యలు గైకొంటామని హెచ్చరించారు. అనంతరం ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న వైద్య సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈసమావేశంలో వారు మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజలు తీసుకోవాల్సిన పలు జాగ్రత్తలపై సూచనలు చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని సూచించారు. ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ వైద్యశాలలలో నాణ్యమైన వైద్యం అందించేలా తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ఈకార్యక్రమంలో డాక్టర్ అరుణ్ కుమార్, మాత శిశు సంరక్షణ అధికారిని డాక్టర్ అర్చన, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, నాగరాజు, పల్లె డాక్టర్ కల్పన, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజయ్య, నర్సింగ్ ఆఫీసర్ చిన్ని హెల్త్ సూపర్వైజర్‌లు దామోదర్‌రెడ్డి, దేవిక, ఫార్మసిస్ట్ శ్రీనివాసచారి, ల్యాబ్ టెక్నీషియన్, వేణుగోపాల్, స్టాఫ్‌నర్స్ సవితలతోపాటు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్‌ల సమస్యలను పరిష్కరించాలి



నవతెలంగాణ-నర్సంపేట

కాంగ్రెస్ మెనిఫెస్టోలో రేషన్ డీలర్‌లకు ఇచ్చిన హామీలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు పంజాల వెంకట్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రేషన్ డీలర్‌లకు రూ.5వేల గౌరవ వేతనం, క్వింటాకు రూ.300ల కమీషన్ ఇస్తామని హామీ ఇచ్చి ఏడాదైనా అమలు చేయకుండా జాప్యం చేయడం సరైందికాదన్నారు. నాడు తొమ్మిది రకాల సరుకులను రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేశారని గుర్తు చేశారన్నారు. పదేండ్లలో ఒక్క రూపాయికే కిలో బియ్యం పంపిణీ చేశారని తెలిపారు. 18 నెలల కాంగ్రెస్ ప్రభుత్వంలో రేషన్ డీలర్‌లకు ఇచ్చిన హామీ అమలు చేయలేదన్నారు. ఉగాది నుంచి సన్న బియ్యం పంపిణీని స్వాగతిస్తున్నామని ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉన్న రేషన్ డీలర్‌ల సమస్యలను పరిష్కరించాలని కోరారు.

వంద శాతం పన్నుల వసూలు

- పంచాయతీ కార్యదర్శి పులి స్రవంతి



నవతెలంగాణ-ఖానాపురం

మండలంలోని కొత్తూరు గ్రామంలో వంద శాతం పన్నులు వసూలు చేసినట్లు ఆ పంచాయతీ కార్యదర్శి పులి స్రవంతి మంగళ వారం వెల్లడించారు. ప్రతి ఆర్థిక సంవత్సరం మార్చి నెలతో ముగుస్తుంది. ఇదిలా ఉండగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మార్చి నెల వరకు పూర్తి పన్నులు వసూలు చేయాలి. కాగా గ్రామంలో మొత్తం ఇంటి పన్నులు రూ.250000, ఇతర పన్నులు రూ.147000 వసూలు చేయవలసి ఉండగా, మంగళవారం నాటికి మొత్తం పన్నులను వసూలు చేసి ఆదర్శంగా నిలిచారు. పన్నుల వసూళ్లలో సహకరించిన సిబ్బందికి గ్రామ ప్రజలకు పంచాయతీ కార్యదర్శి ధన్యవాదాలు తెలిపారు.

కేటీఆర్ సేన డివిజన్ ఇన్‌ఛార్జ్‌గా అజయ్ నియామకం

నవతెలంగాణ-కాశిబుగ్గ

కేటీఆర్ సేన గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ ఇన్‌ఛార్జ్‌గా ఎనుమాముల ప్రాంతానికి చెందిన సౌరం అజయ్ నియమితులయ్యారు. ఈమేరకు మంగళవారం కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మనోహర్ ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా అధ్యక్షుడు మైనాల నరేష్, వర్ధన్నపేట నియోజకవర్గం అధ్యక్షుడు చిర్ర సుమన్ గౌడ్‌లు సౌరం అజయ్‌కి నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈసందర్భంగా సౌరం అజయ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో పదవీ అప్పగించిన రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కేటీఆర్ ఆదేశాల మేరకు పార్టీ విధానాలకు అనుగుణంగా పనిచేస్తానన్నారు. తెలంగాణ రాష్ట్రానికి కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అన్నారు.



ఉపాధిహామీ పథకం కింద పనులు కల్పించాలి



నవతెలంగాణ-నర్సంపేట

జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద కూలీలకు పనులు కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి..నాగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని వ్యకాస కార్యాలయంలో నమిండ్ల స్వామి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో నాగయ్య మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో ఉపాధిహామీ పనులను వేగంతం చేసి వలసలను నిరోధించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధిహామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తుందన్నారు. జాబ్ కార్డులను ఏరివేసే చర్యలను చేపట్టి గ్రామాల్లోని కూలీలను పనికి దూరం చేస్తుందన్నారు. నిధుల్లో కోత విధించడానికి పని ప్రదేశాల్లో ఎస్ఎంఎస్ పంపడం ఉదయం నుంచి సాయంత్రం వరకు పనులు చేయాలని నిబంధన విధించడం సరైందికాదన్నారు. పని ప్రదేశాల్లో కూలీలకు మంచినీళ్ళ, నీడ, పిల్లల కోసం ఆయాలను ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. ప్రమాదాలు జరిగిన వెంటనే ప్రథమ చికిత్స చేయడానికి మెడికల్ కిట్లను, పనిచేయడానికి గడ్డపార, పార అనేక పనిముట్లను ఇవ్వాల్సి ఉండగా బీజేపీ ప్రభుత్వం కోత విధించి కూలీలకు సదుపాయాలు లేకుండా చేసిందని విమర్శించారు. వేతనాలు చాల దారుణంగా పడిపోయాయని రూ.100ల నుంచి రూ.50కి మించి కూలీలకు అందని పరిస్థితి ఉందన్నారు. ఉపాధిహామీ పథకంలో పనులు గిట్టుబాటు లేదనే భావన తీసుకొచ్చిందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధిహామీ పథకానికి ఏటా కేటాయింపులు తగ్గించడమే నిదర్శమన్నారు. పట్టణీకరణ పేరుతో గ్రామాలను విలీనం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకోవడం వల్ల కూలీలకు ఉపాధి హామీ పనులు వర్తించకుండ పోయాయని తెలిపారు. వెంటనే విలీన గ్రామాల కూలీలకు కూడా ఉపాధిహామీ పనులు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో మేట్ల వ్యవస్థ కొనసాగేదని కిందటి ప్రభుత్వం వచ్చాక పూర్తిగా రద్దు చేశారన్నారు. కూలీలకు, మేట్లకు నడుమ వారధిగా ఉండాల్సిన వ్యవస్థను తిరిగి తీసుకరావాల్సిన అవసరం ఉందన్నారు. కిందటేడాది పనులు చేసిన వాచర్లకు వేతనాలు ఇవ్వలేదని వెంటనే పెండింగ్ వేతనాలు చెల్లించాలన్నారు. నిత్యవసర ధరలు రోజంటికి విపరీతంగా పెరుగుతున్నాయని కూలీలకు వేతనాలను దీనికి అనుగుణంగా పెంచాలన్నారు. వేతన సమస్యలను పరిష్కరించకుండా బీజేపీ ప్రభుత్వం కుల, మతం పేరిట రెచ్చగొట్టి ప్రజల్లో వైశామ్యాలను పెంచుతుందని విమర్శించారు. బీజేపీ ప్రభుత్వానికి వ్యవసాయ కార్మికులు సరైన రీతిలో బుద్ధి చెప్పాలన్నారు. ఈసమస్యల పరిష్కారానికి సంఘం పోరాటాలను చేపట్టాలని సూచించారు. ఈసమావేశంలో వ్యకాస జిల్లా కార్యదర్శి భూక్య సమ్మయ్య, జిల్లా నాయకులు పుచ్చకాయల నర్సింహారెడ్డి, ఇస్లావత్ రవి నాయక్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

పేరు గొప్ప.. ఊరు దిబ్బ..



ఎనుమాముల మార్కెట్‌లో 81 పోస్టులు ఖాళీ
పనిభారంతో అధికారులు, సిబ్బంది ఇబ్బందులు
పట్టించుకోని సర్కార్..

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

పేరు గొప్ప.. ఊరు దిబ్బలా వుంది. ఆసియాలోనే పెద్ద వ్యవసాయ మార్కెట్‌గా చెప్పుకునే వరంగల్ ఎనుమాముల మార్కెట్‌లో 81 పోస్టులు ఖాళీగా వున్నాయి. దీంతో అధికా రులు, సిబ్బందిపై తీవ్ర పనిభారం పడుతుంది. ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో 109 పోస్టులుండగా, ఇందులో కేవలం 28 మంది అధికారులు, సిబ్బంది మాత్రమే రెగ్యులర్ పోస్టులలో పనిచేస్తున్నారు. 81 పోస్టులను రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేయాల్సి వుంది. 26 రెగ్యులర్ పోస్టులలో ఔట్‌సోర్సింగ్ సిబ్బందితో సేవలు తీసుకుం టున్నారు. 17 డాటా ఎంట్రీ ఆపరే టర్లు, 48 మంది సెక్యూరిటీ గార్డులను నియమిం చారు. వీరంతా ఔట్‌సోర్సిం గ్‌లోనే భర్తీ చేశారు. ఇందులో కొందరు మార్కెటింగ్ జేడీ, డీడీ కార్యాలయాల్లో పనిచేస్తున్నారు. మార్కెటింగ్ జేడీ, డీడీ కార్యాలయాల్లో పనిచేసే ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి సైతం వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ నుండి వేతనాలు చెల్లిస్తున్నారు.

పనిభారంతో సతమతం

గుగులోతు రెడ్డి, ఉన్నత శ్రేణి కార్యదర్శి, ఎనుమాముల మార్కెట్

ఎనుమాముల మార్కెట్‌లో పెద్ద ఎత్తున పోస్టులు ఖాళీగా వుండడంతో పనిచేస్తున్న సిబ్బందిపై అదనపు భారం పడి ఇబ్బందికరంగా పరిణమించింది. ఔట్‌సోర్సింగ్ సిబ్బందితో పనులను నెట్టుకొస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వానికి మార్కెట్ ఖాళీలపై గతంలోనే నివేదికను పంపారు.

పోస్టులు	ప్రస్తుతం పని చేస్తున్నవారు	ఖాళీ పోస్టులు
సెలక్షన్ గ్రేడ్ కార్యదర్శి	1	-
గ్రేడ్ 2 సెక్రటరీలు	2	-
అసిస్టెంట్ సెక్రటరీలు	2	2
అక్కౌంటెంట్	1	-
సూపర్‌వైజర్లు	11	5
యుడిసి	2	-
ఎల్‌డిసి	-	4
గ్రేడర్‌లు	-	4
టైపిస్ట్	-	1
జూనియర్ సూపర్ వైజర్లు	2	3
అసిస్టెంట్ సూపర్‌వైజర్లు	-	9
అటెండర్లు	3	3
వాచ్‌మెన్‌లు	4	50
మొత్తం	28	81

ఉద్యోగులు రిటైర్మెంట్ అయినా కొద్ది పనిచేస్తున్న సిబ్బందిపై అదనపు భారం పడడంతో ఉద్యోగులు వ్యయప్రయాసాలకు గురవుతున్నారు. పెద్ద వ్యవసాయ మార్కెట్ కావడంతో రైతులకు మౌళిక వసతులకు సంబంధించి, సేవలకు సంబందించి సరైన సిబ్బంది లేక ఇబ్బందులు తప్పడం లేదు.

ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలను తొలగించాలి

- దళితులకు ఇండ్ల స్థలాలకు కేటాయించాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి



నవతెలంగాణ-నర్సంపేట

పట్టణంలోని సర్వే నెంబర్ 121లోని ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలను తొలగించి దళితులకు ఇండ్ల స్థలాలకు కేటాయించాలని భూపోరాట కమిటీ అధ్యక్షులు మంద ప్రకాష్ బాబు కోరారు. కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ సర్వే నెంబర్ 121లోని 4.06 ఎకరాల విస్తీర్ణం కలిగిన ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అవుతుండగా కాపాడడానికి 2010 నుంచి 2016 వరకు రాంనగర్‌కు చెందిన దళితులు గుడిసెలు వేశారని తెలిపారు. నాడు రెవెన్యూ అధికారులు 22 మందిపై కేసులు పెట్టి జైలుకు పంపించారని గుర్తు చేశారు. ఇక్కడి స్థలాన్ని సర్వే చేసి దళితులకు పట్టాలిస్తామని హామీనిచ్చారన్నారు. ఇటీవల ఓ ప్రభుత్వ ఉద్యోగి అక్రమంగా నిర్మాణం చేస్తుండగా అడ్డుకున్నామని అధికారులకు ఫిర్యాదు చేయగా పనులను నిలుపుదల చేశారని తెలిపారు. కాంగ్రెస్ మండలాధ్యక్షులు బానోతు లక్ష్మణ్ నాయక్ రౌడియిజం చేస్తూ దళితులను భయాభ్రాంతులకు గురిచేస్తున్నాడని ఆందళన వ్యక్తం చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా చేపడుతున్న నిర్మాణాలను శాశ్వతంగా నిలుపుదల చేసి అక్కడ నిల్వ చేసిన సామాగ్రిని తొలగించి భూమిని స్వాధీనం చేసుకోవాలన్నారు. ఏడేండ్లు గుడిసెలు వేసుకొని జీవనం సాగించిన దళితులకు పట్టాలివ్వాలని కోరారు. ఈకార్యక్రమంలో వేల్పుగొండ రాజు, బోడ సంజీవ, సాణపెల్లి సరిత, గణిపాక ఇంద్ర, మంద సుధాకర్, బానాల భాస్కర్, ఈదుల స్వామి, మాదాసి భారతి, బొచ్చు వరమ్మ, మందుల భాగ్య, పెండియాల అన్నపూర్ణ పాల్గొన్నారు.

ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

- శాసన మండలి సభ్యులు బసవరాజు సారయ్య



నవతెలంగాణ-వరంగల్

రైతులు ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలని శాసన మండలి సభ్యులు బసవరాజు సారయ్య అన్నారు. మంగళ వారం వరంగల్ జిల్లా నగరంలోని 43వ డివిజన్ రంగ శాయిపేటలో మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి రైతు ఉత్పత్తిదారుల సంఘాల మేళాను ఎమ్మెల్సీ , రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామి రెడ్డిలతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిం చారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశం లో ఎమ్మెల్సీ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి రైతు పక్షపాతి అని, ఇచ్చిన మాటకు కట్టుబడి రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత సీఎంకు దక్కుతుందన్నారు. ఇంది రమ్మ రాజ్యంలో రైతులు, మహిళలు, కార్మికులకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి వివిధ పథకాల ద్వారా ఆర్థికంగా బ్యాంకు లింకేజీలు, రైతులు తక్కువ పెట్టుబడితో వినూత్నమైన సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి అధిక రాబడి పొందే విధంగా నిష్ణాతులైన శాస్త్రవేత్తలు సాంకేతిక పరిజ్ఞానం ఈమేళా లో అందిస్తారని, దేశంలోని చిన్న సన్నకారు రైతుల భేరసారాల శక్తిని మార్కెట్ లింకేజీని పెంచి వారిలో సాధికారత కల్పించడమే లక్ష్యంగా రైతు ఉత్పత్తి దారుల సంస్థలు ఏర్పాటుచేసి ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మెన్ జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి జిల్లా కలెక్టర్‌ల సహకారం తో రాష్ట్ర స్థాయి మేళాను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు., .రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ఆర్థికాభివృద్ధికి చిన్న తరహా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు ను ప్రోత్సహించాలని కలెక్టర్ తెలిపారు. ఫార్మర్ ప్రొడ్యుసర్ ఆర్గనైజేషన్‌లను బలోపేతం చేయ డానికి తోడ్పడుతుందని, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు అధిక లాభాలు వచ్చే విధంగా రైతు ఉత్పత్తి దారుల సంఘాలు కృషి చేయాలన్నారు. ఈ సందర్భం గా ఏర్పాటు చేసిన 50 వ్యవసాయ సంబంధిత పనిముట్లు, యంత్రాలు, ఉత్పత్తుల స్టాళ్లను అతిథులు సందర్శించి యంత్రాల పనితీరు, ఉపయోగాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ ఏసీ డిప్యూటీ ప్రాజెక్టు మేనేజర్ రామన్‌సింగ్, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, పీజే టీఏయూ డైరెక్టర్ జగన్మోహన్ రెడ్డి, అగ్రికల్చర్ జాయింట్ డైరెక్టర్ సుజాత, వ్యవసాయ అధికారి అనురాధ, డీఆర్‌డీవో కౌసల్యాదేవి, జడ్పీ సీఈరామ్ రెడ్డి, జిల్లా ఉద్యానవనాల అధికారి సంగీతలక్ష్మి, మార్కెటింగ్ అధికారి సురేఖ, స్థానిక కార్పొరేటర్ ఎదూరి అరుణ విక్టర్, 33 జిల్లాల రైతు ఉత్పత్తిదారుల సంఘాలు, రైతులు పాల్గొన్నారు.



కేంద్ర ఔషద గిడ్డంగిని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ పట్టణంలోని రంగశాయిపేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో గల కేంద్ర ఔషధ గిడ్డంగి (సెంట్రల్ డ్రగ్ వేర్ హౌస్) ను మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఔషధాల స్టాక్ రిజిష్టర్లు, సిబ్బంది హాజరు రిజిష్టర్‌ను పరిశీలించారు. అనధికారికంగా విధులకు గైర్హాజరైన సూపర్‌వైజర్ నాగమణిని, విధులు సక్రమంగా నిర్వహించని ప్యాకర్ చక్రపాణిలకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టీజీఎంఐడీసీని కలెక్టర్ చరవాణిలో ఆదేశించారు. కలెక్టర్ వెంట వరంగల్ తహసీల్దార్ మహ్మద్ ఇక్బాల్ తదితరులు ఉన్నారు.

ఇందిరమ్మ ఇళ్ళకు భూమిపూజ



నవతెలంగాణ-పర్వతగిరి

మండలలో పైలెట్ ప్రాజెక్ట్‌లో సెలెక్ట్ అయిన జమాల్ పురం గ్రామంలో మంగళవారం మరికొన్ని ఇందిరమ్మ ఇళ్లకు కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు జున్ను కనకయ్య యాదవ్ చేతుల మీదుగా ముగ్గు పోసి భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈకార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ మెంబర్స్ భైరబోయిన సదయ్య, కారింగుల రాధిక, గోదారి నరేష్, ల్యాదెళ్ల హేమంత్, గడ్డం రంజిత్, పిడుగు లింగయ్య, అడ్డూరి సోమయ్య, వడ్లకొండ సారమ్మ, బెల్లంకొండ నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి తైబజార్ వేలం ఖరారు



నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రం పర్వతగిరి తైబజార్ వేలం పాట ఖరారైనట్లు గ్రామ ప్రత్యేకాధికారి, ఎంపీడీవో శంకర్‌నాయక్‌లు మంగళవారం తెలిపారు. స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో 2025- 2026 సంవత్సరానికి గాను దుగ్గొండి మండలం చలపర్తి గ్రామానికి చెందిన శంకేషి మహేందర్ రూ.10 లక్షల ఒక వెయ్యి రెండు వందలకు సీల్ టెండర్ వేసి దక్కించుకున్నట్లు ఎంపీడీవో శంకర్ నాయక్ తెలిపారు. ఈవేలం పాట కార్యక్రమంలో ఎంపీవో పాక శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి సాల్లూరి రఘు, వేలం పాటదారులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ముట్టడిలో పాల్గొన్న యూత్ కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-వర్ధన్నపేట



యువతకు ఉద్యోగాలు ఇవ్వండి సంకెళ్ళ కాదు అనే నినాదంతో యూత్ కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు వరంగల్ అర్బన్ జిల్లా యూత్ అధ్యక్షులు, వర్ధన్నపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పలువురు ముట్టడి కార్యక్రమం నిర్వహించారు పార్లమెంటు ముట్టడి వరంగల్ అర్బన్ జిల్లా అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్, యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు బీరు రాజు, వర్ధన్నపేట యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పత్రి భానుప్రసాద్ పలువురు పాల్గొన్నారు. ఉద్యోగాలు ఇవ్వండి యువకుల చేతులకు సంకెళ్ళ కాదు అనే నినాదంతో జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయ భాను చిబ్, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జెక్కిడి శివ చరణ్‌రెడ్డిల ఆదేశాల మేరకు మంగళవారం జరిగిన ఢిల్లీ పార్లమెంట్ ముట్టడి కార్యక్రమంలో వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ అశ్విన్ రాథోడ్, వరంగల్ అర్బన్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజు, వర్ధన్నపేట యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పత్రి భాను ప్రసాద్, బర్ల సతీష్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్ ఆధ్వర్యంలో.. హెల్త్ క్యాంప్



నవతెలంగాణ-కాశిబుగ్గ

అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్ ఆధ్వర్యంలో మంగళవారం వరంగల్ ఆటోనగర్ లోని జువెనైల్ వెల్ఫేర్ కరెక్షన్ సర్వీస్ అండ్ వెల్ఫేర్ ఆఫ్ స్ట్రీట్ చిల్డ్రన్స్‌లో హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈసందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ యశస్వినీ విద్యార్థులకు వైద్య పరీక్ష నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వ్యాధులు ప్రభలకుండా చూసుకో వాలని, వేడి ఆహారం, పాలు, గుడ్లు బ్రెడ్ మొదలైనవి తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని విద్యార్థులకు సూచించారు. ఈకార్యక్రమంలో స్కూల్ సూపరింటెండెంట్ శ్రీదేవి, నర్మద, రామ రాజేష్ ఖన్నా, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-ఐనవోలు



శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం నందు అర్చక, సిబ్బందిపై భక్తులను అసభ్యకరంగా ధూషిస్తూ భౌతికదాడులకు పాల్పడుతూ అర్చక, సిబ్బంది విధుకు ఆటంకాలు కలిగిస్తున్న కొబ్బరి ముక్కలు సేకరించుకొను టెండర్‌దారు గుండె లావణ్య భర్త యాదగిరిపై పోలీసులు చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ దేవాలయ అర్చకులు, సిబ్బంది, ఫిర్యాదుదారులు దేవాలయ ముందు రాస్తారోకో చేశారు. దేవాలయంలో భక్తులపై దాడులు చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని రిమాండ్ చేయవలసిందిగా డిమాండ్ చేశారు. కొబ్బరి ముక్కలు సేకరించుకునే హక్కులైసెన్స్ వెంటనే రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అర్చక సిబ్బంది పాల్గొన్నారు.

స్టార్టప్‌ల అభివృద్ధికి ఐఎస్‌ఎఫ్‌తో ఎన్ఐటీ ఎంఓయూ

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరంగల్, ఇంటర్నేషనల్ స్టార్టప్ ఫౌండేషన్ కర్ణాటక మధ్య మంగళవారం ఎన్ఐటి వరంగల్ క్యాంపస్‌లో ఒప్పంద కుదుర్చుకొని ఒప్పంద పత్రాలపై ఎన్ఐటి వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి, ,మరియు ఇంటర్నేషనల్ స్టార్టర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు జేఎ.చౌదరిలు సంతకం చేసి పరస్పరం మార్పిడి చేసుకున్నారు. ఈ భాగస్వామ్యంలో భాగంగా, ఇంటర్నేషనల్ స్టార్టప్ ఫౌండేషన్ ఎన్ఐటీ వరంగల్‌లో అభివద్ధి చెందుతున్న కొత్త ఆవిష్కరణలు, స్టార్టప్‌లను మార్గనిర్దేశం చేసి మద్దతు అందిస్తుంది. ముఖ్యంగా, ఇంటర్నేషనల్ స్టార్టప్ ఫౌండేషన్ చాప్టర్‌ను ఎన్ఐటీ వరంగల్‌లో ప్రారంభిస్తున్నట్లు జేఎ.చౌదరి ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ద్వితీయ, తతీయ శ్రేణి నగరాల్లో స్టార్టప్ అభివృద్ధికి అపారమైన అవకాశాలు ఉన్నాయని తెలిపారు. వరంగల్ స్టార్టప్ కేంద్రంగా ఎదిగే అపార సామర్థ్యం కలిగి ఉంది అని ఎన్ఐటీ వరంగల్‌తో కలిసి పని చేయడం ద్వారా యువతలో వ్యవస్థాపకతత్వాన్ని పెంపొందించడానికి, ప్రోత్సహించడానికి తాము కట్టుబడి ఉన్నాం అన్నారు.

ఎన్ఐటీ వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి మాట్లాడుతూ ఇంటర్నేషనల్ స్టార్టప్ ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ చాప్టర్ స్థాపన నిట్ క్యాంపస్‌లో వ్యవస్థాపకత ప్రయత్నాలను మరింత బలోపేతం చేస్తుందన్నారు. ఇలాంటి భాగస్వామ్యాల ద్వారా, ఎన్ఐటీ వరంగల్ వికసిత్ భారత్ లక్ష్యసాధనలో ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి, యువకులకు మద్దతు ఇవ్వడానికి కట్టుబడి ఉందని తెలిపారు.

నేటి నుండి రేషన్‌కార్డుల పరిశీలన

నవతెలంగాణ-ఆత్మకూరు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా రేషన్ కార్డులకై దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల అర్హతలను నేటి నుండి మండల వ్యాప్తంగా ఆయా గ్రామ పంచాయతీల్లో గ్రామ కార్యదర్శులు పరిశీలిస్తారని ఎమ్మార్వో జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ రేషన్‌కార్డులో కుటుంబ సభ్యులను చేర్చుటకు మీ సేవలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులకు తగు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు, జీపీ కార్యదర్శులు పాల్గొన్నారు.

రైతుల పక్షాన్నే సొసైటీ : చైర్మన్ రవీందర్‌గౌడ్

నవతెలంగాణ-ఎల్కతుర్తి



రైతుల పక్షాన్నే సొసైటీ పనిచేస్తుందని విశాల సహకార సంఘం సొసైటీ చైర్మన్ శ్రీపతి రవీందర్‌గౌడ్ అన్నారు. మంగళవారం 70వ మహాసభలో రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గతంలో 150 మంది రైతులతో ప్రారంభమై ప్రస్తుతం 6500 మంది రైతుల వరకు సభ్యత్వంతో కూడిన సహకార సంఘం అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. గత పాలకులు చేసిన తప్పిదాల వల్ల సొసైటీకి ఒక్క రూపాయి అప్పు పుట్టకుండా,కనీసం జీతాలు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. కానీ కేడీసీసీ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, మాజీ ఎమ్మెల్యే సతీష్‌కుమార్ ఆశీస్సులతో అప్పులనుతీర్చి, రైతుల సహాయసహకారాలతో, బ్యాంకు ముందంజలో ఉందన్నారు. రైతుల కోసం శీతల వాటర్ ప్లాంట్, ఏర్పాటు చేసుకున్నామన్నారు. రైతులకు రెండుపంటలకు ఇబ్బంది లేకుండా ఎరువులను అందిస్తూ, పండించిన వరి ధాన్యాన్ని గ్రామాలకు వెళ్లి ప్రభుత్వ మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నామన్నారు. ఈ అభివృద్ధి అంతా రైతులతో మాత్రమే సాధ్యమైందని, పేర్కొన్నారు.

తమ పాలకవర్గం ఐదేళ్లు పూర్తయిన తర్వాత కూడా ప్రభుత్వం ఆరు నెలలు పెంచిందని గుర్తు చేశారు. ఉన్నంతవరకు రైతుల అభివృద్ధి కోసమే పాటు పడతామని పాలకవర్గం పక్షాన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ మునిగడపశేషగిరి, పాలకవర్గ సభ్యులు లోగిని సూరయ్య, ముప్పు మహేందర్, మంతుర్తి సమ్మయ్య, ఐరీదుల రాజిరెడ్డి, కాగితాల శ్రీనివాస్, రమేష్, సీఈవో తిరుపతి, హింగే శివకుమార్ ఝాన్సీ, రైతులు పాల్గొన్నారు.

చేనేత ఐక్య వేదిక రాష్ట్ర కార్యదర్శిగా వెంకటేష్

నవతెలంగాణ-ఎల్కతుర్తి



మండలంలోని గోపాలపురం గ్రామ పద్మశాలి నేత చిదురాల వెంకటేష్‌ని తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర కమిటీ కార్యదర్శిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీరమోహన్ తెలిపారు. గత కొన్నేళ్లుగా పద్మశాలీ సమాజసేవలో చిదిరాల వెంకటేష్ ఉన్నారని, అతని సేవకు తగ్గ ఫలితం దక్కిందన్నారు. వెంకటేష్ మాట్లాడుతూ ఈ పదవితో మరింత భాధ్యత పెరిగిందని పద్మశాలీ జాతిచైతన్యం కోసం చేనేత పరిశ్రమ పరిరక్షణకోసం, పెద్దల ఆశీస్సులతో ముందుకు వెళ్లి అభ్యుదయానికి కృషి చేస్తానన్నారు.

అధ్యాపకుడికి సంస్కృతరత్న పురస్కారం

నవతెలంగాణ-సుబేదారి



హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్‌అండ్‌సైన్స్ కళాశాలలో సంస్కృత విభాగంలో సహాయ ఆచార్యులుగా పనిచేస్తున్న వేదాంతం హరికుమార్‌కు విజయవాడలోని విశ్వజ్యోతి విజ్ఞాన సంస్థ ఆధ్వర్యంలో సంస్కృతి రత్న ఉగాది పురస్కారం 2025. పురస్కారాన్ని అందజేశారు. ఈ మేరకు కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ప్రిన్సిపల్ జ్యోతితో పాటు అధ్యాపకులు, కళాశాల సిబ్బంది ఘనంగా హరికుమార్‌ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పుల్లా రమేష్, డాక్టర్. శ్రీధర్ కుమార్, డాక్టర్ కనకయ్య, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ చందులాల్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ కానుకలు అందించిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని వెంకటేశ్వర్లపల్లిలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు ఆ గ్రామ ముస్లిం సోదరులకు రంజాన్ కానుకలను నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ముస్లిం సోదరులు అతి పవిత్రంగా జరుపుకునే రంజాన్ పండుగకు తెలంగాణ ముఖ్యమంత్రి రంజాన్ కానుకలను ప్రతి ముస్లిం సోదరులకు అందజేస్తున్నారని అందులో భాగంగా పరకాల ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ముస్లిం సోదరులకు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుడ్లేమలహర్రావు,సమన్వయ సమితి నాయకులు పర్నం మల్లారెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఈర్ల చిన్ని, కోడెపాక ఐలయ్య, రవీందర్ యాదవ్, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్ట్స్‌కళాశాల విద్యార్థులకు అభినందన

నవతెలంగాణ-సుబేదారి

కాకతీయ విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం, ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఇటీవల విశ్వవిద్యాలయం క్యాంపస్ లో నిర్వహించిన జిల్లా స్థాయి యూత్ పార్లమెంట్ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు బహుమతి సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి తెలిపారు. మంగళవారం కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ జ్యోతి ఎన్ఎస్-ఎస్ విభాగం అధ్యాపకులు డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ కనకయ్య, డాక్టర్ చందులాల్ డాక్టర్ శ్రీనివాస్ విద్యార్థులను అభినందించారు.

ఆర్టీసీ ఉద్యోగి కుటుంబానికి బీమాసొమ్ము అందజేత

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలైన ఆర్టీసీ డ్రైవర్ ఇలాసాగరం రవీందర్ కుటుంబానికి హనంకొండ యూనియన్ బ్యాంక్ కోటి రూపాయల బీమా సొమ్మును అందజేసింది. ఆర్టీసీ ఉద్యోగులు యూనియన్ బ్యాంకులో నిర్వహిస్తున్న సూపర్ శాలరీ అకౌంట్ హోల్డర్లకు ప్రమాదంలో మరణిస్తే కోటి రూపాయల ఉచిత బీమా సదుపాయాన్ని అమలు చేస్తుంది. ఇందులో భాగంగా ఇలాసాగరం రవీందర్ హనుమకొండ బాలసముద్రం యూనియన్ బ్యాంకులో సూపర్ శాలరీ అకౌంట్ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో గత ఏడాది సెప్టెంబర్ 21న మామునూరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం లో రవీందర్ మరణించారు.

దీనితో యూనియన్ బ్యాంక్ రవీందర్ భార్య కవితకు కోటి రూపాయల బీమా సొమ్ము చెక్కును యూనియన్ బ్యాంక్ వరంగల్ రీజినల్ హెడ్ పలుగుల సత్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం మహేష్, బ్యాంకు మేనేజర్ దిలీప్ కుమార్ పాల్గొన్నారు.

లక్ష్య సాధనకు ఏకాగ్రత, పట్టుదలతో కృషి చేయాలి

- ట్రైబల్ వెల్ఫేర్ స్టడీ సర్కిల్‌లో కలెక్టర్ పి.ప్రావీణ్య



నవతెలంగాణ-నక్కలగుట్ట

విద్యార్థులు ఏకాగ్రత, పట్టుదలతో చదువుతూ లక్ష్యాలను సాధించాలని హనుమకొండ కలెక్టర్ పీ. ప్రావీణ్య అన్నారు. కృషిచేసి మంగళవారం హనుమకొండ బాలసముద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ స్టడీ సర్కిల్‌ను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో సంబంధిత శాఖ అధికారులతో కలెక్టర్ సమావేశమై స్టడీసర్కిల్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్టడీసర్కిల్‌లోని విద్యార్థుల డార్మెటరీ, లైబ్రరీ, డైనింగ్‌హాల్, వంట గది కలెక్టర్ పరిశీలించారు. స్టడీ సర్కిల్ ఉద్యోగార్థులకు 75రోజుల పాటు చేపట్టిన ఉచిత శిక్షణా తరగతులకు కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మొదటి సారి పోటీ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు అనుసరించాల్సిన వ్యూహా న్ని గురించి కలెక్టర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎప్పుడు శ్రమపై దృష్టిపెట్టాలని, ఖచ్చితంగా ఫలితం వస్తుందని, సిలబస్‌ను అనుసరించాలని కలెక్టర్ అన్నారు. తమకు తెలిసిన విషయాలు ఒకరినొకరు పంచుకోవాలని, ఇంటిని చదువును బ్యాలన్స్ చేసుకోవాలని, నిరాశ,నిస్పృహలకు లోనుకావద్దని, ఆశావాహదృకృథంతో ముందుకు వెళ్లాలని ప్రభుత్వ ఉద్యోగాల సాధిన 3,6నెలల్లో పూర్తయ్యేవి కావని, నిరంతర ప్రక్రియగా సిద్దమయి ఉండాలన్నారు. మొదటి సారి సాధించలేకపోయిన రెండవ, మూడవ సారి ప్రయత్నం చేస్తూనే ఉండాలని, 75 రోజుల పాటు శిక్షణ పూర్తయినప్పటికి స్టడీసర్కిల్ శిక్షణ సిబ్బందితో ఎల్లప్పుడు తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని, నోటిఫికేషన్‌లపైఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. శిక్షణకేంద్రం నుండి తమ తమ ఇండ్లకు వెళ్లినప్పటికి బ్యాచ్‌లో ఉన్న విద్యార్థులతో వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి అప్‌డేట్ సమాచారం అందించడం జరుగుతుందని, పరిస్థితులు లక్ష్యసాధనకు అడ్డంకులుకావని, అవకాశాలను విజయాలుగా మలచుకోవాలన్నారు. మానసికంగా ధృడంగా ఉండాలని, సమస్యలకు ఆందోళన చెందకుండా, పరిష్కారానికి ఆలోచించాలన్నారు. లక్ష్యసాధనకు వనరులు ఎప్పుడు అడ్డంకి కాదన్నారు. శిక్షణా కేంద్రంలో ఇంకా కావలసిన వసతులును సమకూర్చడం జరుగుతుందని, వనరులు సృష్టించుకోవాలని, అవకాశాలు విజయానికి మెట్టుగా మలచుకోవాలని కలెక్టర్ అన్నారు.

ఉద్యోగార్థుల సందేహాలు, అనుసరించాల్సిన విధివిధానలపై విద్యార్థులకు కలెక్టర్ నివృత్తి చేశారు. అనంతరం విద్యార్థులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో డిటిడిఓ ప్రేమకళా, ఏసీఎం సారయ్య దొర, ట్రైబల్ వెల్ఫేర్ స్టడీసర్కిల్ ప్రిన్సిపాల్ లింగాలశ్రీరాములు పాల్గొన్నారు.

ఆశావర్కర్లపై లాఠీచార్జీని నిరసిస్తూ భారీ ర్యాలీ, రాస్తారోకో

- ఆశాలకు రూ.18 వేల ఫిక్స్ వేతనం ఇవ్వాలి
- సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఆశాలకు ఫిక్స్ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఆశావర్కర్స్ యూనియన్ సిఐటియు ఇచ్చిన పిలుపులో భాగంగా సోమవారం హైదరాబాద్‌లోని మెడికల్ కమిషనరేట్ కార్యాలయం ముందు జరిగిన ధర్నాలో ప్రభుత్వం ఆశాలపై లాఠీచార్జి చేసి అక్రమంగా అరెస్టుచేసి కేసులు పెట్టడాన్ని నిరసిస్తూ సీఐటీయూ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పబ్లిక్‌గార్డెన్ నుండి అంబేద్కర్ సెంటర్ వద్దకు వరకు ప్రదర్శన నిర్వహించి అరగంటపాటు రాస్తారోకో చేశారు. దీంతో ట్రాఫిక్ పెద్దఎత్తున స్తంభించింది. ఆశాల ఐక్యత వర్ధిల్లాలి ప్రభుత్వ నిర్బంధం ఆపాలి అక్రమ కేసులు ఎత్తివేయాలి, సిఐటియు జిందాబాద్ ఫిక్స్ వేతనం రూ.18 వేలు ఇవ్వాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం ఆశాలపై లాఠీచార్జీ ప్రయోగించడాన్ని సీఐటీయూ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. మహిళలపై మగపోలీసుల చేత లాఠీచార్జి చేయడం, బలవంతంగా అరెస్ట్ చేస్తూ మహిళలని చూడకుండా ఈడ్చి వ్యాన్లో ఎక్కించడంతో చాలామంది ఆశాలు సొమ్మసిల్లిపోయారని ఈ విధంగా మహిళలపై దాడులు సరైనవి కావు అని ఆయన అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకే 18000 ఆశాలు డిమాండ్ చేస్తున్నారని ఇచ్చిన హామీని అమలు చేయడానికి ముఖ్యమంత్రి 15 నెలలు గడుస్తున్న ఎందుకు అమలు చేయడం లేదని ఆయన డిమాండ్ చేశారు డ్యూటీలో మరణిస్తే ఆశలకు రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని ఆశలను మూడవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఆశా యూనియన్ సిఐటియు నాయకులు సిహెచ్ రాజేశ్వరి, ఈ.శోభలీల, గొర్రె పుతిలి, రమ, భాగ్య, సంపూర్ణ, స్వప్న, ఎం.కవిత, తార లతోపాటు ఆశాలు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

- వరంగల్ పోలీసు కమిషనర్ సన్‌ప్రీత్‌సింగ్





నవతెలంగాణ-దామెర

సైబర్ నేరాలపై ప్రజలను చైతన్యవంతం చేసేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. నూతన పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా మంగళవారం దామెర పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను సందర్శించి రికార్డులను పరిశీలించారు. స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వివరాలతో పాటు ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్‌పరిధిలో అధికంగా ఎలాంటి నేరాలకు సంబంధించి కేసులు నమోదవుతాయని, ఎలాంటి గోడవలు అధికంగా జరుగుతాయని, ఎంత మంది రౌడీ షీటర్లు వున్నారు ? వారిని ఎలా తనిఖీ చేస్తారని అలాగే స్టేషన్ అధికారి రోజువారి వివరాలను పోలీస్ కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ నెలకోసారి తప్పనిసరిగా స్టేషన్‌అధికారి తప్పనిసరిగా రౌడీ షీటర్లతో పాటు అనుమానిత వ్యక్తుల ఇండ్లను సందర్శించి వారి స్థితిగతులపై చుట్టు ప్రక్కలవారి ద్వారా ఆరాతీయాలని, మత్తు పదార్థాలు, సైబర్ నేరాలపై ముమ్మరంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, పోలీస్ స్టేషన్ వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం చేయాలని ఎస్‌హెచ్‌ఓకు సూచించారు.

ఈ కార్యక్రమంలో ఈస్ట్‌జోన్ డీసీపీ అంకిత్‌కుమార్, ఏఎస్పీ ప్రస్తుతం దామెర స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ మనన్‌భట్, పరకాల ఏసీపీ సతీష్‌బాబు, పరకాల రూరల్ సీఐ రంజిత్‌రావు, ఎస్‌ఐ కొంక అశోక్, సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసులు నిజాయితీగా పనిచేయాలి

ఆత్మకూరు : పోలీసుల గౌ రవ మర్యాదలు పెంపొందిం చే విధంగా నిజాయితీగా పోలీస్ అ ధికారులు పనిచేయాలని వరం గల్ సీపీ సన్‌ప్రీత్‌సింగ్ పేర్కొ న్నారు. మంగళవారం తొలిసారి ఆత్మకూరు పోలీస్‌స్టేషన్‌ను ఆ యన సందర్శించారు. ముందుగా స్టేషన్‌పరిసరాలను పరిశీలించారు. అనంతరం స్టేషన్ లో ఏర్పాటు చేసిన సిసికెమెరాల కంట్రోల్ రూంలోని సిసి కెమెరాల పనితీరు, స్టేషన్‌లోని వివిధ రికార్డు గదులను సిపి పరిశీలించి పలు రికార్డులను తనిఖీ చేశారు. స్టేషన్ పనితీరుతోపాటు, స్టేషన్‌పరిధిలో ఎలాంటి నేరాలు జరుగుతాయి, ఎంత మంది రౌడీ షీటర్లు వున్నారు, రోజు ప్రమాదాల సంఖ్య, పోలీస్ స్టేషన్ పరిధి ఏ మేరకు ఉంది, స్టేషన్ సిబ్బంది మొదలైన వివరాలను ఇన్స్‌స్పెక్టర్ సంతోష్‌ను సిపి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీపీ సన్‌ప్రీత్‌సింగ్ మాట్లాడుతూ ఫిర్యాదులు పై వేగంగా స్పందించాలని, ముఖ్యంగా పోలీస్ స్టేషన్ పరిధిలో వరంగల్ నుండి భూపాల పట్నం ప్రధాన రోడ్డు మార్గం వుండటం ద్వారా ఈ మార్గంలో రోడ్డు ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని, నేరాల నియంత్రణలో నిరంతరం అప్రమత్తంగా వుండాలని పోలీస్ కమిషనర్ సూచించారు. అనంతరం అక్రమ ఇసుక రవాణాను కట్టడి చేసేందుకు కటాక్షపూర్ ప్రాంతంలో ఏర్పాటుచేసిన పోలీస్ చెక్‌పోస్టును సందర్శించారు.

ఈ సందర్భంగా చెక్‌పోస్టు లో విధులు సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకోవడంతో పాటు, రోజు మొత్తం మీద ఎన్ని వాహనాలు తనిఖీ చేస్తారు. అలాగే అనుమతులు వున్న ఇసుక వాహనాలను ఏవిధంగా తనిఖీలు నిర్వహిస్తారని చెక్‌పోస్టు సిబ్బంది పోలీస్ కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్, పరకాల ఏసిపి సతీష్ బాబు, సీఐ సంతోష్‌కుమార్, ఎస్ఐ పి.తిరుపతి పాల్గొన్నారు.

వేసవిలో తరగతులు నిర్వహిస్తున్న ప్రైవేట్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-నయింనగర్



ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా గ్రేటర్ వరంగల్ నగరంలో వేసవిలో తరగతులు నిర్వహిస్తున్న ప్రైవేటు జూనియర్ కాలేజీల పై చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ జిల్లాకార్యదర్శి డి.తిరుపతి డిమాండ్ చేశారు. హనుమకొండ, రాంనగర్ సుందరయ్య భవన్‌లో మంగళవారం డివైఎఫ్ఐ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి మానసిక ప్రశాంతత అవసరమని డాక్టర్లు చెబుతున్నా అవేమీ పట్టించుకోకుండా ప్రైవేటు జూనియర్ కాలేజీలు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి డబ్బులు వసూలు చేయడం కోసం కోచింగ్‌ల పేరుతో వేసవికాలంలో క్లాసులు నిర్వహించి విద్యార్థులను తీవ్రంగా ఇబ్బందులు పెడుతున్నారని, ప్రైవేటు కాలేజీలకు ర్యాంకులే కావాలి తప్ప విద్యార్థుల ఆరోగ్య గురించి పట్టించుకోకుండా, కోచింగ్‌ల పేరుతో వేలాది రూపాయలు వసూలు చేస్తుంటే జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఇంటర్ విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని ప్రకటించిన బోర్డు, ప్రైవేటుగా కోచింగ్ నిర్వహిస్తున్న కాలేజీలపై ఎందుకు చర్యలుతీసుకోవడం లేదని, ఇంటర్ ప్రథమ సంవత్సరం పూర్తయిన విద్యార్థులకు సెకండ్ ఇయర్ క్లాసులు నిర్వహిస్తున్నారని, ముందస్తుగా క్లాసులు నిర్వహిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను ఫీజులు కట్టాలని వేధిస్తున్నారన్నారు. ఇంటర్ బోర్డు షెడ్యూలు ప్రకటించక ముందే అడ్మిషన్లు నిర్వహిస్తూ, ముందస్తు క్లాసులు, కోచింగ్ నిర్వహిస్తున్న ప్రైవేటు జూనియర్ కాలేజీలపై చర్యలు తీసుకోకుంటే ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

ఈ సమావేశంలో డివైఎఫ్ఐ వరంగల్ జిల్లా కార్యదర్శి డి.సాంబమూర్తి, హనుమకొండ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్, నాయకులు మంద సుచందర్, ఓ.చిరంజీవి, యువన్, కర్ణాకర్, అనిల్, రాజు, శ్రీకాంత్ లు పాల్గొన్నారు.

భరోసా, షీ టీం కేంద్రాలను సందర్శించిన డీసీపీ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



వరంగల్ పోలీస్ కమిషనరేట్ క్రైమ్‌డీసీపీగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన బి.జనార్ధన్ మంగళవారం రంగంపేటలోని భరోసా షీటీం కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్‌లు సువర్ణ, సుజాతలు పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం లైంగిక దాడులకు గురైన మహిళలు బాలికలు యువతలకు భరోసా కేంద్రం ద్వారా అందిస్తున్న సేవలను ఇన్‌స్పెక్టర్ సువర్ణ డీసీపీకి వివరించారు.అలాగే షీ టీం పనితీరుతో పాటు మహిళల భద్రత కోసం తీసుకున్న చర్యలు, ప్రజలకు అవగాహన కోసం చేపడుతున్న కార్యక్రమాలపై ఇన్‌స్పెక్టర్ సుజాత డీసీపీకి వివరించారు.

చలివేంద్రాన్ని ప్రారంభించిన సీఎండి

నవతెలంగాణ-నక్కలగుట్ట



టీజీఎన్పిడిసీఎల్ భవన్, నక్కలగుట్టలో మంగళవారం హన్మకొండ సర్కిల్ ఆవరణలో హోప్‌ఫుల్ హార్ట్స్ సొసైటీ వ్యవస్థాపకుడు అధ్యక్షుడు కేవి.జాన్సన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంట్లో వెలుగుల జ్యోతిని నింపుతున్నామని అలాగే ప్రతి ఒక్కరి దాహార్తిని తీర్చడంలో ఎన్పీడీసీఎల్ ఉద్యోగుల కృషి అద్వితీయమన్నారు. మానసిక వికలాంగులకు, వృద్ధులకు, అనాథలకు, వితంతువులకు సహాయం చేస్తున్న హోప్‌ఫుల్ హార్ట్ సొసైటీ వారిని ప్రశంసించారు. పేదలకు సేవ చేయాలనే తపన వారిలో మెండుగా ఉండటం, సామజిక బాధ్యతతో ముందుకు పోవడం అభినందనీయమన్నారు.

ఈ కార్యక్రమంలో ఎన్పీడీసీఎల్ ఇంచార్జీ డైరెక్టర్లు బి.అశోక్‌కుమార్, సదర్‌లాల్, వి.తిరుపతిరెడ్డి, టి.మధుసూదన్, సీజీఎంలు రవీంద్రనాథ్, వెంకటరమణ, జీఎంలు వేణుబాబు, హన్మకొండ ఎస్‌ఈ మధుసూదన్, వరంగల్ ఎస్‌ఈ గౌతమ్‌రెడ్డి, హోప్‌ఫుల్ హార్ట్స్ సొసైటీ ప్రతినిధులు ఫాతిమారెడ్డి, ప్రభాకర్, రఘు,మధుసూదన్‌రెడ్డి, కాంతం రాజు, నరేందర్‌పాల్, శ్రీనివాసరావు, రాజనరేందర్, అనిల్, రవీందర్‌దేవ్, సమత, బాస్కర్, మురళి, రాజ్‌పాల్, కిరణ్, రఘునందన్, మొహసిన్, దేవేందర్‌రెడ్డి, అక్బర్, అంజాద్, ప్రదీప్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి

- ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ మధుకుమార్

నవతెలంగాణ-శాయంపేట



వేసవి కాలం సమీపిస్తున్న దృష్ట్యా గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా గ్రామపంచాయతీ కార్యదర్శులు చూసుకోవాలని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ మధుకుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఎంపీడీఓ ఫణిచంద్ర అధ్యక్షతన గ్రామ పంచాయతీ కార్యదర్శులకు నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ వేసవిలో గ్రామాల్లో తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పైపులైన్‌లు, చేతి పంపులు ఓహెచ్ఎస్ఆర్ నిచ్చెన మరమ్మత్తులు చేయాలని సూచించారు గ్రామాల్లో నీటి సమస్యలు ఉంటే అందుబాటులో ఉన్న ఫండ్స్ ద్వారా పనులు చేయటకు ప్రతిపాదనలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ వెంకటేష్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ముస్లీంలకు రంజాన్ కిట్స్ పంపిణీ

నవతెలంగాణ-సుబేదారి



49వ డివిజన్ లో నిరుపేద ముస్లింలకు టిపీసీసీ సోషల్ మీడియా కార్యదర్శి మొహమ్మద్ ముస్తాక్ నేహాల్ ఆధ్వర్యంలో రంజాన్ కిట్స్ ఆందజేశారు. పవిత్ర రంజాన్ మాసంను పురస్కరించుకొని మూస్తాక్ నేహల్ ఆధ్వర్యంలో హన్మకొండ 49 వ డివిజన్ లో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మానస రాంప్రసాద్, సీనియర్ నాయకులు రాజ మల్లా రెడ్డి నిరుపేద ముస్లిం సోదరులకు రంజాన్ కిట్లను అందచేశారు. ఈ సందర్భంగా ముందస్తుగా ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏనుగుల దయాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

షాపింగ్ కాంప్లెక్స్, అంగడి వేలం వాయిదా

నవతెలంగాణ-శాయంపేట



మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ షాపింగ్ కాంప్లెక్స్ అంగడి వేలం పాటను వాయిదా వేస్తున్నట్లు శాయంపేట గ్రామ ప్రత్యేక అధికారి , తహసిల్దార్ కల్వల సత్యనారాయణ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన షాపింగ్‌కాంప్లెక్స్, ఆంగడీవేలంపాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా షాపింగ్ కాంప్లెక్స్ 7 గదులకు 5 గదులకే టెండర్లు పడ్డాయని మొత్తం 7 రూములకు టెండర్ పడి ఒక్కో రూముకు ఇద్దరు చొప్పున టెండర్ వేస్తేనే టెండర్ ప్రక్రియ పూర్తిచేస్తామని తహసిల్దార్ తెలిపారు. అంగడి వేలం గత ఏడాది కంటే తక్కువ రేటుకు వేలంపాట పాడడంతో అంగడి వేలాన్ని కూడావాయిదా వేస్తున్నట్లు తెలిపారు. ఈనెల 28న షాపింగ్ కాంప్లెక్స్‌కు, అంగడికి వేలం పాట నిర్వహించబడుతుందని వేలంలో పాల్గొనేవారు ఈనెల 27న సాయంత్రం 5 గంటల్లోపు షాపింగ్ కాంప్లెక్స్ డిపాజిట్ రూ.10వేలు చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీకార్యదర్శి మడికొండ రత్నాకర్ సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డికి చిత్రపటానికి క్షీరాభిషేకం

నవతెలంగాణ-ధర్మసాగర్



మండలంలోని పెద్ద పెండ్యాల గ్రామ పరిధిలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మహిళలకు రూ.3.81 లక్షల విఎల్ఆర్ ఇచ్చినందుకు సీసీ తిరుపతయ్య ఆధ్వర్యంలో మంగళవారం ఆయనకు క్షీరాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళ సాధికారత సాధించేందుకు మహిళా సంఘాలు ఉండేందుకు వారి అభ్యుదయానికి సహాయపడే విధంగా ఉండేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వారికి వడ్డీలేని రుణాలను ఇచ్చినందుకు ఈ సందర్భంగా ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

రానున్న రోజులు మహిళలు ప్రతి ఒక్కరు వారి సంక్షేమం కోసం ప్రత్యేక చొరవతీసుకొని పొదుపు సంఘాలలో ఉండాలని సూచించారు. మహిళలందరికీ ప్రభుత్వం అండగాఉంటూ వారి సంక్షేమం కోసం కృషి చేస్తుందని సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళ సంఘ అధ్యక్షురాలు, విఓలు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పైలట్ కాలనీ బ్యారెక్స్, క్వార్టర్స్‌ను సివిల్ అధికారుల ఆకస్మికంగా తనిఖీ

నవతెలంగాణ -కోల్‌బెల్ట్



భూపాలపల్లి ఏరియాలోని పైలట్ కాలనీ బ్యారెక్స్, టి2 క్వార్టర్లను ఏరియా సివిల్ అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్మికులు , కుటుంబీకులు అనేక సమస్యలను అధికారుల ముందు ఉంచారు. గుర్తించిన సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని కాలనీవాసులు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కావూరి మారుతి డీజీఎం (పర్సనల్), రవికుమార్ డిజిఎం (సివిల్) తదితరులు పాల్గొన్నారు.

నేడు మినీ మేడారం జాతర హుండీల లెక్కింపు

నవతెలంగాణ- తాడ్వాయి



నేడు బుధవారం మినీ మేడారం జాతర వనదేవతల హుండీలు లెక్కించనున్నట్లు ఎండోమెంట్ ఈవో రాజేంద్రం తెలిపారు. మినీ జాతర ముందు నుండి నేటి వరకు హుండీలలో పడిన మేడారం సమ్మక్క సారల వనదేవతల కానుకలను లెక్కించినట్లు పేర్కొన్నారు. మండల మెజిస్ట్రేట్ తాసిల్దార్ జె సురేష్ బాబు ఆధ్వర్యంలో పూజారులు, ఎండోమెంట్ అధికారుల ఆధ్వర్యంలో సీసీ కెమెరాల నడుమ 54 హుండీల లెక్కింపు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పస్రా సీఐ గద్ద రవీందర్, స్థానిక ఎస్ఐ ననిగంటి శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నడుమ వనదేవతల హుండీల లెక్కింపు జరగనున్నట్లు తెలిపారు.

ప్రణాళికలు రూపొందించాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాలో సమగ్ర ప్రణాళికా అమలుకు సంబంధించి 'సబ్ కి యోజన - సబ్ కి వికాస్' కింద జిల్లా, మండల ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ తెలిపారు. మంగళవారం ఐడీఓసీ కార్యాలయంలో జిల్లా స్థాయి సమావేశం నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సమర్థవంతమైన అభివృద్ధి చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామ, మండల స్థాయిలో ప్రజా భాగస్వామ్యాన్ని పెంచి ప్రణాళికలను రూపొందించాలన్నారు. అదనపు కలెక్టర్లు అశోక్‌కుమార్, విజయలక్ష్మి, సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డీపీఓ నారాయణరావు, డీఆర్డీఓ నరేష్, ఇతర శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీవోలు పాల్గొన్నారు.

మహిళా సాధికారతపై అవగాహన సదస్సు

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండల కేంద్రమైన తాడిచెర్లలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాల,వ ల్లారం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో బాలల హక్కులు,మహిళ చట్టా లపై అవగాహన కార్యక్రమాన్ని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ భాగ్యలక్ష్మి అధ్యక్షతన మంగళవారం మహిళా సాధికారత, సఖి కేంద్రాల ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల కోసం ప్రవేశపెట్టిన పథకాలపై అవగాహన కల్పించారు. బాల్య వివాహాల నిర్మూలన, బాలల అక్రమ రవాణ,చిన్నపిల్లల సమస్యల పరిష్కా రం కోసం 1098, వృద్ధుల సమస్యల పరిష్కారం కోసం 14567, మహిళా సమస్యల పరిష్కారం కోసం 181 టోల్ ఫ్రీ నెంబర్లకు, సైబర్ క్రైమ్ సమ స్యలు వస్తే 1930 ఫోన్ చేసి సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత ఇన్‌చార్జి మిషన్ కోఆర్డినేటర్ అనూష, జెండర్ స్పెషలిస్ట్ మమత, సఖి సరిత, ఉపాధ్యాయులు,అంగన్‌వాడీ టీచర్స్, కిశోర బాలికలు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

తాగు నీటి సమస్య పరిష్కారానికి కృషి

- మున్సిపల్ కమిషనర్ బిర్రు శ్రీనివాస్

నవతెలంగాణ-భూపాలపల్లి



భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధి అన్ని వార్డులలో తాగు నీరు సమస్య పరిష్కారానికి ప్రత్యేక కృషి చేస్తున్నట్లు భూపాలపల్లి మున్సిపల్ కమిషనర్ బిర్రు శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లా డుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం రానున్న వేసవి కాలాన్ని ద ష్టిలో ఉంచుకొని పట్టణ ప్రజలకు త్రాగునీరు సమస్యలు రాకుండా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నీటికి సంబంధించిన ఫిర్యాదులు, విన తుల కోసం మున్సిపల్ కార్యాలయంలో కాల్ సెంటర్ నెంబర్ 897818 0036 ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పట్టణ ప్రజలు తాగు నీటికి ఇబ్బందులు ఉంటే సంప్రదించాలని సూచించారు.

వాటర్ షెడ్ రథయాత్ర పనులను పరిశీలన

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఈనెల 29న కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న వాటర్ షెడ్ రథయాత్రలో భాగంగా సాగునీటి వనరుల పెంపొందించుకోవడానికి వాటర్ షెడ్ పథకం ద్వారా మండలంలోని పెద్దతూండ్ల,అడ్వాలపల్లి గ్రామాల్లో వాటర్ షెడ్ పనులను మంగళవారం భూపాలపల్లి జిల్లా అడిషనల్ డిఆర్డీఓ గోవింద్ పరిశీలించారు. అనంతరం డబ్ల్యూడిసి నిధుల ద్వారా జీరో వడ్డీతో అందజేసిన రుణాలతో మహిళలు ఏర్పాటు, జీవనోపాధులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో సీసీ రవికుమార్, ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ శేఖర్, ఫీల్డ్ అసిస్టెంట్ సంతోష్, స్వశక్తి గ్రూపు మహిళలు పాల్గొన్నారు.

నవోదయలో 'ఫ్రోబెల్' విద్యార్థికి సీటు

నవతెలంగాణ-గణపురం



మండల కేంద్రంలోని ఫ్రోబెల్ మోడల్ హై స్కూల్ విద్యార్థి ఇ. వర్షిత్. జవహర్ జవహర్ నవోదయ లో సీటు సాధించినట్లు ప్రిన్సిపాల్ ఎల్ క ష? తెలిపారు. వర్షిత్ కు మామునూర్ నవోదయ లో సీటు సాధించినట్లు తెలిపారు. ఈ విద్యార్థికి పాఠశాల యాజమాన్యం విద్యార్థి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

నవోదయకు గ్రీన్‌వుడ్ విద్యార్థి ఎంపిక

నవతెలంగాణ-మహదేవపూర్



మండలంలోని గ్రీన్‌వుడ్ పాఠశాల విద్యార్థి కొక్కు అనిల్ కుమార్ నవోదయకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ చీరల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మంగళవారం వెలువడిన ఫలితాల్లో విద్యార్థి సానిత్ కుమార్ ఉత్తమ ప్రతిభ కనబరిచి 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఆరవ తర గతిలో ప్రవేశానికి ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం శ్రీనివాస్‌రెడ్డి, డైరెక్టర్ ఆకుతోడు రాజ్‌కుమార్ పాఠశాల యా జమాన్యం విద్యార్థితోపాటు విద్యార్థి తల్లిదండ్రులను అభినందించారు.

గిరిజన రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- తెలంగాణా వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం కోదండరెడ్డి
- తెలంగాణా విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ ఎస్ అన్వేష్‌రెడ్డి

నవతెలంగాణ-ములుగు





ఏజెన్సీ ప్రాంత గిరిజన రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, రైతులు అధైర్య పడొద్దని, అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకుంటుందని తెలంగాణ వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం కోదండరెడ్డి, తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ ఎస్ అన్వేష్‌రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆదివాసీ గిరిజన వ్యవసాయ క్షేత్రాలలో మొక్కజొన్న విత్తన పంట వైఫల్యంపై మెంబెర్స్ రాములునాయక్, రాంరెడ్డి, గంగాధర్, నరసింహారెడ్డి, వెంకన్నయాదవ్‌తో కలిసి వారు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి సురేష్‌కుమార్ పలు అంశాలు వివరించారు. మొక్కజొన్న విత్తన పంట వైఫల్య సంఘటన తమ దృష్టికి వచ్చిన వెంటనే మొక్కజొన్న ఆకులు, కంకుల శాంపిల్స్ సేకరించి హైదరాబాద్ డీఎన్ఏ ఫింగర్ ప్రింట్ ల్యాబ్‌కు పంపించినట్టు చెప్పారు. మార్చి 12, 13 తేదీల్లో సీడ్ సర్టిఫికేషన్ ఏజెన్సీ అధికారుల పర్యటన నివేదికను వ్యవసాయశాఖ మంత్రికి సమర్పించినట్టు చెప్పారు. డాట్ సెంటర్ శాస్త్రవేత్తలు దిలీప్ కుమార్ అధ్యక్షతన క్షేత్రస్థాయిలో పర్యటించి మొక్కజొన్న ఉత్పాదకత ఎందుకు తగ్గిందనే కోణంలో విచారణ చేసి ప్రభుత్వానికి నివేదిక సమర్పించారన్నారు. డీఏఓ, ఆర్డీవోలతో ప్రత్యేక కమిటీ వేసి విచారణ చేపట్టామన్నారు. 959 మంది రైతులు 2168 ఎకరాల్లో రైతులు నష్టపోయారని, నష్టప రిహారం చెల్లించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. ఆర్గనైజర్స్ రైతులకు అనధికారికంగా అధిక వడ్డీలకు అప్పులు ఇచ్చిన విషయంలో చర్యలకు ప్రతిపాదించినట్టు చెప్పారు. డీఎంహెచ్ఓ ఆధ్వర్యంలో కమిటీ వేసి మొక్కజొన్న పంట వల్ల కలిగే ఆరోగ్య దుష్ప్రభావాలను అంచనా వేసి చర్యలు తీసుకుంటున్నామన్నారు. రైతు ప్రతినిధులు మాట్లాడుతూ.... మొక్కజొన్న విత్తన పంట వైఫల్య నష్టపరిహారం చెల్లించాలని, అధిక వడ్డీ రుణాలను నిరోధించాలని అన్నారు. కోదండరెడ్డి స్పందించి చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. సమావేశంలో ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా, రెవెన్యూ అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంపత్‌రావు, అడ్వైజర్లు దొంతి నరసింహారెడ్డి, రామాంజనేయులు, సుచరిత, అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ జాయింట్ డైరెక్టర్, హైదరాబాద్, ఆర్డీఓ వెంకటేష్, మెంబర్ సెక్రటరీ సంధ్యారాణి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్, విత్తన ఉత్పత్తికి సంబంధించిన కంపెనీ రిప్రజెంటేటివ్స్, ఆర్గనైజర్లు, సంబంధిత శాఖల అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి





వేసవిలో తాగు, సాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలోని సమావేశ మందిరంలో తాగు,సాగు నీరు, ఉపాధీ హామీ అమలు, ఎల్ఆర్ఎస్, ఇంటి పన్నుల వసూలు,ఇందిరమ్మ ఇళ్లు,రేషన్ కార్డుల మంజూరు తదితర అంశాలపై మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, ఏపీఓలు, మిషన్ భగీరథ ఏఈలు, డీఈలతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... గ్రామాల్లో అధికారులు క్షేత్ర స్థాయిలో పంచాయతీ సెక్రటరీల ద్వారా పరిశీలించి నివేదికలు తయారు చేసి అందించాలన్నారు. మండల స్థాయిలో అధికారులు అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి తాగు నీటి సమస్యలపై నివేదికలు అందించాలని తెలిపారు. మిషన్ భగీరథ నీటి సరఫరా అందించాలని బోర్లు, చేతి పంపులు పని తీరును పరిశీలించాలని అన్నారు. సమస్యలు ఉన్న చోట మరమ్మతులు చేపట్టాలన్నారు. ఉపాధి హామీ ద్వారా కూలీలకు సరైన పనిదినాలు కల్పించాలని కూలీలకు 5రోజులలో డబ్బు చెల్లించాలని అన్నారు. ఉదయం సాయంత్రం పని దినాలు కల్పించాలని నిర్దేశిత టార్గెట్ ను సాధించాలని తెలిపారు. 31 మార్చి కల్ల అన్ని పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. కూలీలకు అవగాహన కల్పించి ఎక్కువ మందికి పని కల్పించాలని తెలిపారు. సెగ్రిగేశన్ షెడ్‌లను ఉపయోగంలోకి తీసుకురావాలని సూచించారు. మార్చి 31 వ రకు ఎల్ఆర్ఎస్ డబ్బు చెల్లించిన వారికి 25 శాతం మాఫీ ఉంటుందని అన్నారు. కాటారం మండలంలో అత్యధిక దరఖాస్తులు ఉన్నాయని వెంటనే వాటిని పరిశీలించాలన్నారు. గ్రామస్థాయిలో ఇంటి పన్నులు వసూలు చేపట్టి 91 శాతం వసూలు చేశారని ఈనెల 31 వరకు 100శాతం పూర్తి చేయాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం త్వరిత గతిన చేపట్టాలని, మంజూరైన ఇండ్ల పనులు మొదలు పెట్టాలని అన్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకున్న గ్రామాలలో లబ్దిదారులకు అవగాహన కల్పించాలని అన్నారు. మంజూరైన ప్రతి ఇంటికి మార్కింగ్ చేయించాలని ఇంటి నిర్మాణం చేపట్టి పునాది నిర్మించగానే లక్ష రూపాయలు అకౌంట్‌లో పడతాయని తర్వాత మిగిలిన పనులు చేపట్టాలని తెలిపారు. మిగిలిన దరఖాస్తులను వెరిఫికేషన్ చేయాలని అన్నారు. ఏప్రిల్ 1వ తేది నుండి ప్రభుత్వం సన్న బియ్యం అందించబోతుందని, నూతన రేషన్ కార్డుల కోసం చేసుకున్న దరఖాస్తుల వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేసి అర్హులందరికి నూతన రేషన్ కార్డులు అందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్‌కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డీపీఓ నారాయణరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ నళిని, మిషన్ భగీరథ ఈఈ మణిక్యాల రావు, డీఆర్డిఓ నరేష్, ఇరిగేషన్ ఈఈలు, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సమర్ధవంతంగా నిర్వహించాలి

- నూతనంగా 40 అటోమెటిక్ ప్యాడి క్లినర్‌లు :
- జిల్లా పౌరసరఫరా అధికారి సయ్యద్ పైసల్ హుస్సేన్
- జిల్లా మేనేజర్ పౌర సరఫరా సంస్థ రాంపతి

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ



ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు సమర్ధవంతంగా చేపట్టాలని జిల్లా పౌరసరఫరా అధికారి సయ్యద్ పైసల్ హుస్సేన్, జిల్లా మేనేజర్ పౌర సరఫరా సంస్థ రాంపతి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో రబీ 2024-25 సీజన్‌లో ఏటూరునాగారం, మంగపేట, వా జేడు, కన్నాయిగూడెం, వెంకటాపురం(కె) మండలా లకు చెందిన వరి కొనుగోలు నిర్వాహకులు, ఏఓలు, ఏఈఓలు, వరికోత మిషన్ యజమాను లతో ఒక రోజు శిక్షణ, అవగాహన కార్య క్రమాన్ని నిర్వహించారు. పౌరసరఫరా అధికారులు హాజరై మాట్లాడారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద తూర్పాల మిషన్స్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. జి ల్లాకు నూతనంగా 40 ప్యాడీ క్లినర్స్ వచ్చాయన్నా రు. తేమను పరీక్షించి మిషనరీని అందుబాటులో పెట్టుకొని రైతులకు అన్యాయం జరగకుండా చూ డాలన్నారు. ఎప్పటి లోడ్‌ను లారీల్లో అప్పుడే తర లించాలన్నారు. వరి ధాన్యంను రైతులు ఆరబెట్టు కొని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని కో రారు. కార్యక్రమంలో జిల్లా కోపరేటివ్ ఆఫీసర్ సర్దార్ సింగ్, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ డీఆర్డీఓ గోవింద్ చౌహన్, మండల ఉప తహసీల్దార్ బి రాహుల్ చంద్రవర్మ, మండల వ్యవసాయ అధికారి వేణుగోపాల్, ఐదు మండలాల ఏఈవోలు ఎంఏవోలు, సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ రామచందర్ పాల్గొన్నారు.

జిల్లా మత్స్యశాఖ అధికారిని సస్పెండ్ చేయాలి

నవతెలంగాణ-గణపురం



గణప సముద్రం చెరువులో చేపలు పోయకుండానే పోసినట్లు బిల్లులు తీసుకొని అవినీతి అక్రమాలకు పాల్పడ్డ జిల్లా మత్స్యశాఖ అధికారి అవినాష్ ను వెంటనే సస్పెండ్ చేయాలని గణపసముద్రం చెరువు చైర్మన్ మల్లవేని రాజు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. గణప సముద్రం చెరువుకు ప్రభుత్వం తరపున 8 లక్షల 30వేల చాప పిల్లలు మంజూరయ్యాని అన్నారు. ఈ క్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి సంబంధిత కాంట్రాక్టర్‌తో మిలాఖత్ అయి కేవలం లక్ష 30వేల చేపలు మాత్రమే చెరువులో పోయడం జరిగిందని అన్నారు. మిగతా చేప పిల్లలు పోయకుండానే అవినీతికి పాల్పడ్డట్లు తెలిపారు. చెరువులోకి చేపపిల్లలను పోయాలని పలుమార్లు జిల్లా మత్స్య శాఖ అధికారిని అడిగినా స్పందించకుండా తెల్ల కాగితాలపై సంతకాలు చేపిస్తూ పాలకవర్గాన్నే బెదిరింపులకు గురి చేశాడన్నారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు దృష్టికి ఆధారాలతో తీసుకెళ్లడం జరిగిందని అన్నారు. చేప పిల్లల పంపిణీపై వివరాలు ఇవ్వకుండా దాటవేయడంతో తాము ఆధారాలు సేకరించి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుకు అందజేశామన్నారు. మత్స్యశాఖలో అవినీతి అక్రమాలకు పాల్పడిన జిల్లా అధికారిని సస్పెండ్ చేసి, డబ్బులను రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే సత్యనారాయణరావుకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాలభద్రయ్య. మల్లవేని సారంగం, కోలా నర్సయ్య, మల్లవేని రవి, తదితరులు పాల్గొన్నారు.

వనదేవతలను దర్శించుకున్న 'అన్వేష్ రెడ్డి'

నవతెలంగాణ -తాడ్వాయి



మేడారంలో సమ్మక్క-సారలమ్మ వనదేవతలను మంగళవారం తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ సంకేట అన్వేష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి వచ్చి దర్శించుకున్నారు. ఎండోమెంట్ అధికారులు, పూజారులు ఆదివాసి సాంప్రదాయాల ప్రకారం ఘనంగా స్వాగతం పలికారు. వనదేవతలకు ఇష్టమైన పసుపు, కుంకుమ, చీరే, సారే సమర్పించి ప్రత్యేక మొక్కులు చెల్లించారు. సమ్మక్క - సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు వనదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఎండోమెంట్ అధికారులు, పూజారులు శాలువాలు కప్పి సన్మానించి, ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్‌గౌడ్, మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజు, ప్రాథమిక సహ కార సంఘం(పీఏసీఎస్) చైర్మన్ పులి సంపత్‌గౌడ్, మంగపేట మండల అధ్య క్షులు మైల జయరాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ వివిధ మండలాల అధ్యక్షులు, మాజీ సర్పంచ్ ఇరుప సునీల్, మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు బత్తిని రాజు, కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కళ్యాణి, ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పీరీల వెంకన్న, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు రవి, గ్రామ కమిటీ అధ్యక్షులు రాజేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యాలు వెలికి తీయడమే యువ ఉత్సవ్

- గురుకులాల రీజినల్ కోఆర్డినేటర్ ఠాగూర్ హరిసింగ్

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ



విద్యార్థులతో పాటుగా యువతలో ఉన్న వివిధ రకాలనైపుణ్యాలు వెలికితీసే వేదికగా యువ ఉత్సవ్ నిలిచిందని గిరిజన గురుకులాల రీజినల్ కోఆర్డినేటర్ ఠాగూర్ హరి సింగ్ తెలిపారు. మండల కేంద్రంలోని ఏటూరు నాగారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నెహ్రూ యువకేంద్ర మై భారత్ డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ అధ్యక్షతన యువ ఉత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు విద్యా సంబంధమైన అంశాలతో పాటుగా ఇతర అంశాల్లోనూ నైపుణ్యాలు కలిగి ఉం డాలని వారు సూచించారు. ఏడు పోటీలలో పాల్గొన్న విజేతలకు అభినందనలు తెలిపారు. గెలుపు ఓటములతో సంబంధం లేకుండా ఉత్సాహంగా పాల్గొనడం సంతోషకరమని ప్రశంసించారు. యువత ఇలాంటి అవకాశాలు ఉపయోగించుకో వాలని సూచించారు. యువత చదువుతో పాటుగా పోటీ పరీక్షలు, వ్యక్తిత్వ వికాసం అంశాలపై దృష్టి పెట్టాలని కోరారు. ఎన్వైకే డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ మాట్లాడుతూ భారత ప్రభుత్వం 2047 నాటికి అభివ ద్ధి చెందిన దేశంగా నిలిచే లక్ష్యంతో చేస్తున్న కృషిలో యువ ఉత్సవంలో విద్యార్థులను భాగం చేస్తున్నట్లు తెలిపారు. డీసీఓ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ ప్రేమలత, కళాశాల ప్రిన్సిపల్ రేణుక, జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్, యూత్ క్లబ్ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో 'ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్'

నవతెలంగాణ-మంగపేట



మండలంలోని రాజుపేట జడ్పీ పాఠశాలలో మంగళవారం ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భానోత్ బాలాజీ అధ్యక్షతన ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్య క్రమాన్ని నిర్వహించారు. ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ ఇన్చార్జి కొత్తపల్లి పోషన్న దాట్ల పద్మ ఆధ్వర్యంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్యాన రాష్ట్ర సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా ఆ రాష్ట్ర ప్రజల వస్త్రధారణతో పాఠశాలకు హాజ రయ్యారు. హర్యాన రాష్ట్ర వంటకాలు చేయించడంతోపాటు ఆ రాష్ట్ర ప్రజల సాంప్రదాయక నృత్యాన్ని ప్రదర్శించారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ఎర్రం సుమతి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలజీ మాట్లాడారు. వల్లాబాయ్ జయంతి సందర్భంగా ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమం రూపొందించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చీపు రామారావు, అల్లం శ్రీనివాస్, భూక్య మహా దేవి, గుండారపు శ్రీనివాస్, బరిగల రాజయ్య, అనుమ పావని శివ నాగేంద్ర ప్రసాద్, వి రాజ్యలక్ష్మి, గడ్డం శ్రీనివాస్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

సీఏల ముందస్తు అరెస్ట్

నవతెలంగాణ-మంగపేట



సీఐటీయూ ఆధ్వర్యంలో హైదారాబాద్ లోని ఇందిరాపార్క్ వద్ద చేపట్టనున్న ధర్నాకు వెళ్లకుండా ఐకేపీ వీవోలు, సీఏలను మంగళవారం పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఐకేపీ, సీఏల జిల్లా నాయకుడు ధూళిపాళ గణేష్ బాబు మాట్లాడారు. పనికి తగిన వేతనం, ఉద్యోగ భద్రత విషయంలో చేపట్టిన ధర్నాకు వెళ్లకుండా ముందస్తు అరెస్టు చేయడం సరికాదన్నారు. ప్రస్తుత ప్రభు త్వంపై తమకు నమ్మకం ఉందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తమకు అప్పగించిన పనులను చేయడమే గాక ఐకేపీ ద్వారా అమలవుతున్న పలు స్కీములను సకా లంలో లబ్ధి దారులకు అందజేస్తున్నట్లు చెప్పారు. తమ శ్రమను గుర్తించి కనీస వేతనం రూ.24000కు పెంచాలని అన్నారు. ఈ విషయంలో రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి సీతక్క చొరవచూపాలన్నారు. అరెస్టు అయిన వారిలో వి వసంత, ముత్తెబోయిన రమేష్, డి ఎల్లయ్య కల్పన, రాధ జయలక్ష్మి, సంధ్య ఉన్నారు.

ఆశ వర్కర్ల వేతనాలు పెంచాలి : సీపీఐ(ఎం)

- సీపీఐ(ఎం) చిట్యాల కార్యదర్శి చింతల రజనీకాంత్

నవతెలంగాణ-చిట్యాల



ఆశ వర్కర్లకు కనీస వేతనం రూ. 18 వేలు ఇవ్వాలని, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని సీపీఐ(ఎం) చిట్యాల కార్యదర్శి చింతల రజనీకాంత్ డి మాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆశ వర్కర్లు చేస్తున్న నిరసనకు మద్దతు తెలిపి ఆయన మాట్లాడారు. వేతనాల అమలు కోసం ఆశా వర్కర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ స్థాయిలో ఆందోళనలు చేస్తున్నాయన్నారు. 45వ, 46వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సిఫారసుల ప్రకారం పెన్షన్, సామాజిక భద్రత, ఇతరత్రా ప్రయోజనాలను ఆశా కార్యకర్తలకు కల్పించాలన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అంబేద్కర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి అందజేసి నిరసన తెలిపారు. హైదరాబాద్ కమిషనర్ రేట్ ముట్టడిలో భాగంగా వందల సంఖ్యలో పోలీసులు మోహరించి, బలవంతంగా వాహనాల్లో ఎక్కించి పోలిస్ స్టేషన్లకు తరలించడం, లాఠీ చార్జ్ చేయడం దుర్మార్గమని అన్నారు. కార్యక్రమంలో రాధిక, స్వప్న, సరోజన, మానస, సాయివేద, సుమలత, కృష్ణవేణి, విజయ, కవిత, జ్యోతి, స్రవంతి, రమ, కల్పన, భాగ్యలక్ష్మి, ప్రమీల సునిత తదితరులు పాల్గొన్నారు.

యువత సన్మార్గంలో పయనించాలి : ఎస్సై శ్రీకాంత్ రెడ్డి

నవతెలంగాణ -తాడ్వాయి





భవిష్యత్తు బాగుండాలంటే యువత సన్మార్గంలో పయనించాలని తాడ్వాయి ఎస్సై ననిగంటి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఆ గ్రామానికి సంబంధించిన పోలిస్ వారితో గ్రామసభలు నిర్వహించారు. పోలీసులే గ్రామాల ప్రజల వద్దకు వెళ్లి, గ్రామాల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. యువత నడవడిక పట్ల వారి తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు గమనిస్తుండాలని అన్నారు. ఫోన్లలో బెట్టింగ్ యాప్‌లు ఉండకుండా చూడాలన్నారు. బెట్టింగ్ యాప్ లకు, గంజాయి మత్తు పదార్థాలకు యువత చెడు మార్గంలో ఉపయోగిస్తున్నారని ఆవేదన చెందారు. గుడి, చర్చి, మసీదులలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని గ్రామస్తులతో మాట్లాడారు. రోడ్డు భద్రత నియమాలపై, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు యువతకు మొట్టమొదటి గురువు తల్లిదండ్రులే అన్నారు. గ్రామంలో ఎలాంటి సమస్య అయినా తమ ద ృష్టికి తీసుకురావాలని సూచించారు.

కలెక్టరేట్ వద్ద చలివేంద్రం ప్రారంభించిన కలెక్టర్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఎండల తీవ్రత అధికంగా ఉన్న కారణంగా ప్రజలు చలివేంద్రాలను వినియోగించుకొని దాహార్తిని తీర్చుకోవాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ మెయిన్ గేట్ వద్ద సెర్ప్ - గ్రామీణాభివద్ధి శాఖ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జిల్లా సమాఖ్యచే చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని కలెక్టర్ రిజ్వాన్‌బాషాషేక్‌ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ పనుల నిమిత్తం, అలాగే కలెక్టరేట్ కు వచ్చే అర్జీదారులు, సందర్శకులు వేసవితాపం నుంచి సేదతీరేందుకు వీలుగా ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రజలంతా ఈ చలివేంద్రాన్ని వినియోగించుకొని తమ దప్పికను తీర్చుకోవాలని కోరారు. అనంతరం ప్రజలకు కలెక్టర్ మంచి నీటిని అందించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ వసంత, ఎల్డీఎం శ్రీధర్, సమాఖ్య మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

నేత్ర వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-పాలకుర్తి

ప్రభుత్వం నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబిరాలను గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ వైద్యాధికారి సిద్ధార్థ రెడ్డి సూచించారు. మంగళవారం మండల కేంద్రంలో గల గ్రామపంచాయతీలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని వైద్యాధికారిణి గాయత్రి, కంటి వైద్యాధికారి రాజయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిద్ధార్థరెడ్డి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ ఆదేశాల మేరకు జిల్లా వైద్యాధికారి కే.మల్లికార్జునరావు, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఓ సుధీర్ పర్యవేక్షణలో పాలకుర్తి మండలంలో వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. కంటిచూపు కోల్పోయిన వారు ప్రపంచాన్ని చూడలేరని తెలిపారు. కంటి చూపు మందగించకూడదనే సదుద్దేశంతో సికింద్రాబాద్ లో గల సప్తగిరి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కంటి ఆపరేషన్ ఉన్న వారిని గుర్తించి సప్తగిరి కంటి ఆసుపత్రిలో ఉచితంగా కంటి ఆపరేషన్ నిర్వహించడంతోపాటు ఉచితంగా మందులను అందజేస్తారని తెలిపారు.

ఇప్పటివరకు మండలంలో సుమారుగా 18 మందికి కంటి పరీక్షలు నిర్వహించారన్నారు. కంటి పరీక్షల నిమిత్తం మరో 45 మందిని సికింద్రాబాద్ కంటి ఆసుపత్రికి సప్తగిరి కంటి ఆసుపత్రి యాజమాన్యం తీసుకువెళ్లారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలకు ఉచిత కంటి వైద్య సేవలు విస్తరించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ శ్రీనివాసరెడ్డి, సిహెచ్ఓ రమణమ్మ, పీహెచ్ఎంఎన్ లిల్లీ దేబోరా, సూపర్వైజర్ ఇంద్రాణి, ఏఎన్ఎం స్రవంతి, శ్రీదేవిలతో పాటు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

నెల్లుట్లలో చలివేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-లింగాలఘణపురం



మండలంలోని నెల్లుట్ల గ్రామంలో ఎంపిడిఓ జలంధర్ రెడ్డి మంగళవారం చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి రఘురామకృష్ణ, పంచాయతి కార్యదర్శి ఆర్. శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

వృథాగా పోతున్న మిషన్ భగీరథ నీరు

నవతెలంగాణ-లింగాలఘణపురం



మండలంలోని నాగారం గ్రామ సమీపంలో కళ్లెం రోడ్డు ప్రక్కనే నిర్మించిన మిషన్ భగీరథ మెయిన్ వాటర్ ట్యాంక్ నిండి మంగళవారం నీరు వధాగా పోతుందని స్థానికులు తెలిపారు. కొన్ని గ్రామాల్లో నీటికొరత ఉన్నప్పటికీ మెయిన్ వాటర్ ట్యాంకు నిండగానే కిందికి విడుదల చేయాల్సిన సంబంధించిన అధికారులు, సిబ్బంది ఎవరు లేకపోవడంతో స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

విద్యుద్ఘాతంతో గీతా కార్మికుడి మృతి

నవతెలంగాణ-పాలకుర్తి



విద్యుద్ఘాతానికి గీతా కార్మికుడు మృతి చెందిన సంఘటన మంగళవారం మండలంలోని బమ్మెరలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బమ్మెర గ్రామానికి చెందిన బెల్లంకొండ సోమయ్య (50) గీత వృత్తి ముగించుకొని ఇంటికి వచ్చాడని తెలిపారు. ఇంటి ఆవరణలో ఉన్న నీటి సంపులో గల విద్యుత్ మోటారు పనిచేయకపోవడంతో విద్యుత్ మోటారును రిపేరుచేస్తుండగా ఘటన జరిగిందని తెలిపారు. విద్యుత్‌షాక్‌తో నీటిసంపులో పడిపోయిన సోమయ్యను స్థానికులు బయటకు తీసి జనగామ ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మతి చెందాడని అన్నారు. మృతుడి కుమారుడు గణేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ దూలం పవన్‌కుమార్ తెలిపారు. సోమయ్య మృతి చెందడంతో బమ్మెరలో విషాదం నెలకొంది. కళ్లముందే గీతా వృత్తి ముగించుకుని ఇంటికి వచ్చి మృత్యువాత పడడం పట్ల తోటి గీతా కార్మికులు, గ్రామస్తులు కన్నీరు మున్నీరై విలపించారు. కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.

గీతా కార్మికుడు సోమయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు గ్రామస్తులు కోరారు.

సిద్ధేశ్వరస్వామి హుండీ ఆదాయం రూ.3,80,145లు

నవతెలంగాణ-బచ్చన్నపేట



మండలంలోని ప్రముఖ పుణ్య క్షేత్రాలలో ఒకటైన సిద్ధేశ్వర స్వామి దేవస్థానం హుండీ లెక్కింపు మంగళవారం జరుపగా రూ.3,80,145 లు వచ్చాయని ఆలయ ఈవో వంశీ, నల్గొండ జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ లక్ష్మీ తెలిపారు. ఈ కార్యక్రమంలోప్రధాన అర్చకులు ఓం నమశ్శివాయ, పాలకవర్గ సభ్యులు చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి , ధర్మకర్తలు ఈర్ల శివరాములు,నేరెళ్ల రాజయ్య కార్యాలయ సిబ్బంది క్రాంతి, మధు, అర్చక సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

పేదలకు అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చేయూత

నవతెలంగాణ-పాలకుర్తి



పాలకుర్తి గ్రామానికి చెందిన రిక్షా కార్మికుడు గాదపాక రాములు అనారోగ్యంతో ఇటీవలే మృతి చెందడంతో ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్ మంగళవారం రాములు చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. పాలకుర్తి గ్రామానికి చెందిన తాళ్లపల్లి రత్నాకర్ సహకారంతో రాములు కుటుంబానికి 25 కిలోల బియ్యంతో పాటు నిత్యావసర సరుకులను అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అందజేశామని తెలిపారు. రిక్షా కార్మికుని కుటుంబాన్ని ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ జీడి హరీష్, కోశాధికారి ఒర్రె కుమారస్వామి, ట్రస్ట్ సభ్యులు తాళ్లపల్లి రత్నాకర్, పిట్టల శ్రీను, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఆశ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక చేయూత

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



రఘునాథపల్లి పిహెచ్‌సి పరిధిలోని నిడిగొండ ఆరోగ్య ఉపకేంద్రం పనిచేస్తున్న ఆశాకార్యకర్త మహేశ్వరి ఇటీవల గుండె పోటుతో ఆకస్మిక మరణించగా ఆమె కుటుంబానికి జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మల్లికార్జునరావు ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ చేతుల మీదుగా ఆర్థిక సహాయం అందజేశారు. వైద్య, ఆరోగ్య శాఖాధికారి ఆదేశాల మేరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రఘునాథపల్లి సిబ్బంది, ఆశాలు స్పందించి రూ.61వేలు, అలాగే జిల్లాలో పనిచేస్తున్న ఇతర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది, డాక్టర్స్, ఆశా కార్యకర్తలు స్పందించి సుమారు రూ.47,200లు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం తరపున రూ.25వేలతో కలిపి రూ.1,33,200లు కుటుంబ సభ్యులకు జిల్లా కలెక్టర్ సమక్షంలో మహేశ్వరి భర్త సిహెచ్. యాదగిరికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా, అడిషనల్ కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్‌ల చేతుల మీదుగా డాక్టర్ కె.మల్లిఖార్జున్ రావు అందజేశారు. అలాగే కుటుంబాన్ని ఆదుకోవడంలో భాగంగా కూతురుకు అవుట్ సోర్సింగ్ ఆశా కార్యకర్తగా నియమించేందుకు ప్రభుత్వానికి సిఫార్స్ చేస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు.

పలుగు చేతపట్టి...ఉపాధి పనుల్లో కలెక్టర్

- గోవర్ధనగిరిలో ఉపాధిహామీ పనుల పరిశీలన



నవతెలంగాణ-జనగామ

ఆయన ఓ జిల్లా పాలనాధికారి ప్రజలతో మమేకమవుతూ ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారు. పలుగు, పార చేతపట్టి కూలీలతో కలిసి మంగళ వారం జిల్లాలోని రఘునాథపల్లి మండలంలోని గోవర్ధనగిరి గ్రామ శివారులో జరుగుతున్న ఉపాధి హామీ ఆర్‌సీబీ రోడ్డు పనుల్లో భాగస్వామిగా మారి పరిశీలించారు. అక్కడ జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ స్వయంగా కూలీలతో కలిసి కూలీపని చేశారు. అలాగే కూలీల సమస్యలు, కల్పిస్తున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. కూలీల కుటుంబ వివరాలు, ఉపాధిహామీ కూలీ డబ్బులు, పనివేళలు, తదితరాల విషయాలను అడుగుతూ, వారితో హాయిగా ముచ్చటిస్తూ మమేకమయ్యారు.

ఈ సందర్భంగా ఎంత మంది ఇక్కడ ఈ కూలీ పనులు చేస్తున్నారు..? వారి పని వేళలు, ఎప్పటి వరకు రోజుకు ఎంత మేర కొలతతో పనులు చేస్తున్నారు..? వంటి వివరాలపై ఆరా తీశారు. ఈ మేరకు అధికారులు స్పందిస్తూ 143 మంది ఈ కూలీ పనులు చేస్తున్నారన్నారు. ఎండా కాలం దృష్ట్యావారి పని వేళలు ఉదయం 7 నుంచి 11 వరకు అని తెలిపారు. రోజుకు 2 మీటర్ల వెడల్పు, ఒక మీటరు లోతు కొలతలతో పనులు చేస్తున్నారని వారు కలెక్టర్ కు వివరించారు. అలాగే ఉపాధి హామీ పనులకు సంబంధించిన కొలతల పుస్తకాన్ని, జాబ్ కార్డులను, మాస్టర్ రోల్ ను పర్యవేక్షించి, అన్ని రిజిస్టర్ లను స్పష్టంగా నిబంధనలకు అనుగుణంగా సక్రమంగా నిర్వహించాలని, పనుల పురోగతికి సంబంధిత వివరాలను ఎప్పటికప్పుడు నవీకరించాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా తాగునీరు, నీడ తదితర మౌలిక సదుపాయాల కల్పనపై సంతృప్తి వ్యక్తం చేశారు. వేసవి ప్రభావం ఎక్కువగా ఉన్నందున వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

శరీరం డీ హైడ్రేషన్‌కు గురికాకుండా సరిపడా స్వచ్ఛమైన తాగునీరు, ఉత్తేజితులయ్యేందుకు గాను ఓఆర్ఎస్ నీటిని క్రమం తప్పకుండా తాగాలని, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కూలీలకు సూచించారు. అనంతరం కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్ లను కలెక్టర్ అందజేశారు.

ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట డీఆర్డీఏ వసంత, ఎంపిడిఓ శ్రీనివాస్, ఏపీఎంలు, ఉపాధి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య నివారణకు నిధులు కేటాయించాలి

మంత్రి సీతక్కను కోరిన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి





నవతెలంగాణ-పాలకుర్తి

పాలకుర్తి నియోజకవర్గం ల త్రాగునీటి సమస్య నివారణకు నిధులు కేటాయించాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్కను కోరారు. మంగళవారం అసెంబ్లీ ప్రాంగణంలో గల ఛాంబర్ లో మంత్రి సీతక్కను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి తాగునీటి సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ తాగునీటి శాఖ పరిధిలో చేపట్టిన పనుల్లో రూ.2 లక్షల వరకు పనులు మాత్రమే టెక్నికల్ క్యూసీ పెట్టాలని, రూ.2 లక్షలు లోపు పనులకు క్యూసీ పెట్టకూడదని మంత్రికి వివరించామని తెలిపారు.

పట్టణ, గ్రామీణ ప్రాంతాలతో పాటు ఆవాస ప్రాంతాల్లో ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తాగునీటి సమస్యను సత్వరమే పరిష్కరించేందుకు నిధులు కేటాయించి యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తిచేయాలని కోరామని తెలిపారు. రూ.2లక్షల లోపు పనులకు క్యూసి పెట్టకపోవడంతో తాగునీటి సమస్యల తాత్కాలిక పనులు త్వరితగతిన ప్రారంభమయ్యే అవకాశం ఉందని, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యల పరిష్కారానికి దోహదపడుతుందన్నారు. సమస్యలను మంత్రి సీతక్క స్పందించారని, త్రాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టేందుకు అధికారులతో చర్చించి మార్గదర్శకాలు విడుదల చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గంలో తాగునీటి సమస్యను పరిష్కరించడంతోపాటు సమస్యల పరిష్కారం పట్ల, అభివృద్ధి సంక్షేమ పథకాల అమలుపట్ల ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పట్ల ప్రజల్లో విశ్వాసం పెరుగుతుందని మంత్రి తెలిపారు అన్నారు.

ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, దేవరుప్పుల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి బస్టాండ్ అభివృద్ధికి మంత్రి చొరవ

పాలకుర్తి బస్టాండును పూర్తిస్థాయిలో అభివద్ధి చేసేందుకు రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవ తీసుకున్నారని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి తెలిపారు. మంగళవారం మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాలకుర్తి బస్టాండులో నెలకొని ఉన్న సమస్యలను మంత్రిదృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి బస్టాండును గత 30సంవత్సరాలుగా ఎవరు పట్టించుకోకపోవడంతో నిరాదారణకు గురైందని, పాలకుర్తి రాజీవ్‌చౌరస్తాలో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండడం, వాహనాలు రాజీవ్ చౌరస్తాలోనే నిలపడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రయాణికుల సౌకర్యార్థం బస్టాండును అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలని అసెంబ్లీలో ప్రస్తావించానని తెలిపారు.

ప్రయాణికులతో పాటు బస్సులు బస్టాండ్ కు రావడంతో రాజీవ్ చౌరస్తాలో ప్రమాదాలను నివారించగలిగామని తెలిపారు. దాతల సహకారంతో బస్టాండ్‌లో తాత్కాలిక వసతులు కల్పించామని వివరించారు. బస్టాండ్‌ను అభివృద్ధి చేయాలని మంత్రిని కోరగా స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారని తెలిపారు.

పాలకుర్తి బస్టాండు అభివద్ధికి తక్షణమే చర్యలు తీసుకోవాలని, పనులు ప్రారంభించి ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు ఉండే విధంగా దష్టి పెట్టాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారని తెలిపారు. బస్టాండు అభివద్ధి కోసం మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించడంతో కతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, దేవరుప్పుల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న బీజేపీ ప్రభుత్వం



- గ్రామస్థాయి నుంచి రాజ్యాంగ వ్యవస్థ కాపాడుకోవాలి
- డీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తుందని, గ్రామస్థాయి నుండి రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని డిసిసి అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఆదేశాలతో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్, టీపీసీసీ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ పిలుపు మేరకు జనగామ పట్టణ కేంద్రంలోని గాయత్రి గార్డెన్స్ లో జనగామ జిల్లా కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన జైబాపు జైభీమ్ జైసంవిధాన్ కార్యక్రమంలో పాల్గొన్న కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, కార్యక్రమ ఇంచార్జ్‌లు మాజీ జెడ్పీ చైర్మన్ లకావత్ ధన్వంతి, జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌లు మాట్లాడారు.

భారత దేశంలో రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని, రాజ్యాంగ ప్రజాస్వామ్య పాలన సాగించాలని రాహుల్ గాంధీ భారత్ జూడో యాత్ర చేపట్టారన్నారు. గత పదేళ్లకు పైగా దేశాన్ని పాలిస్తున్న బిజెపి రాజ్యాంగాన్ని అవమానపరుస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ మోడీ మార్క్ పాలనా సాగిస్తోందని ఆరోపించారు. రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్య వ్యవస్థలను కాపాడుతూ, గౌరవిస్తూ పాలన చేయాల్సిన పాలకులు నేడు వ్యవస్థలను నాశనం చేస్తున్నారన్నారు. దేశ ప్రజలకు సమాన హక్కులు, సమన్యాయం కల్పిస్తూ రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛను ప్రజాస్వామ్య స్ఫూర్తిని బిజెపి పాలకులు కాలరాస్తున్నారని విమర్శించారు.దేశంలో ఇటీవల పరిణామాలు సమాజంలో అశాంతిని నెలకొల్పుతూ, విభేదాలు సృష్టిస్తూ రాజకీయ మనుగడ కోసం మత విద్వేషాలను రెచ్చ గొడుత, రాజ్యాంగం -లౌకికవాదంపై బీజేపీ దాడి చేస్తోందన్నారు. రాజ్యాంగం ఇచ్చిన మతస్వేచ్ఛను కాలరాస్తూ కట్టు, బొట్టు, తిండి, పూజ అన్నింటిపైన ఆంక్షలు పెడుతూ ప్రజల హక్కులకు భంగం కల్పిస్తున్నారన్నారు.

రాజ్యాంగాన్ని, లౌకికవాదాన్ని కాపాడటానికి 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్' సమావేశం నిర్వహిస్తున్నామని, .ప్రజల హక్కులను ముఖ్యంగా 'భావ ప్రకటనా స్వేచ్ఛ'ను కాపాడటం, రాజ్యాంగాన్ని రక్షించడం కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని,

లౌకికవాదం వంటి రాజ్యాంగ విలువలకు కాంగ్రెస్ మాత్రమే విశ్వసనీయత, ప్రాముఖ్యత ఇచ్చిందన్నారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి మీద ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర గీతం తో ప్రారంభించి కార్యక్రమం అనంతరం జై బాపు జై భీమ్ జై సంవిధాన్ ప్రతిజ్ఞ చేశారు.

ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు డాక్టర్ లక్ష్మి నారాయణ నాయక్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మారజోడురాంబాబు, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్‌యాదవ్, డాక్టర్ సెల్ నాయకులు డా.రాజమౌళి, డిసిసి ఉపాధ్యక్షులు గంగం నరసింహరెడ్డి, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షులు మేరుగు బాలరాజు గౌడ్, వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, కొమ్ము రవి, కొల్లూరి శివ, లక్ష్మి నారాయణ, వగలబోయిన యాదగిరి, సురేష్, పట్టణాల అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి, దాసరి శ్రీకాంత్, జిల్లా కమిటీ సభ్యులు,అనుబంధ సంఘాల ప్రతినిధులు, ఏఎంసీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

గాయపడిన గీత కార్మికుడికి కేజీకేఎస్ నాయకుల పరామర్శ



నవతెలంగాణ-లింగాలఘణపురం

తాటిచెట్టుపై నుండి కిందపడి గాయాలపాలైన మండల కేంద్రానికి చెందిన గంగాదేవి నరసింహులను కేజీకేఎస్ జిల్లా కార్యదర్శి బాల్నే వెంకటమల్లయ్య మంగళవారం పరామర్శించారు. కులవృత్తిలో భాగంగా గంగాదేవి నరసింహులు సోమవారం ఉదయం 11 గంటలకు తాటి చెట్టు ఎక్కి కల్లు గీస్తున్న క్రమంలో కాలుజారి కిందపడడంతో గమనించిన తోటి గీత కార్మికులు, కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న వెంకటమల్లయ్య బాధితుడిని పరామర్శించి మాట్లాడారు. జనగామ జిల్లా కేంద్రంలో నీరా, తాటి, ఈత ఉత్పత్తులను ఏర్పాటు చేసి కల్లుగీత కార్మికులకు యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, కల్లుగీత కార్మిక కుటుంబాలకు ప్రతి కుటుంబానికి రూ.2లక్షల రుణాలు ప్రభుత్వం అందించాలన్నారు. కాటమయ్య రక్షణ కవచం ఇచ్చి గీత కార్మికుల ప్రాణాలను కాపాడాలని అలాగే పెండింగ్‌లో ఉన్న ఎక్స్‌గ్రేషియా విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు బసగాని మహేందర్, కూటిగంటి రమేష్, టిసిఎస్ అధ్యక్షులు బోయినస్వామి, ఉపాధ్యక్షులు బెజ్జం అంజనేయులు, కార్యదర్శి ఎడ్ల తిరుపతి, గంగదేవి లక్ష్మయ్య ,బోయిని శివకష్ణ, సోషల్ మీడియా కన్వీనర్ ఎడ్ల వసంతు, ఎడ్ల మల్లేశం, బోయిని జంపి, బోయిన మల్లేశం, ఆకుల నరసింహులు వారితో కుటుంబ సభ్యులు గంగాదేవి రేణుక, అరుణ్, వైష్ణవి, పావని తదితరులు పాల్గొన్నారు.

పంటలకు రూ.50వేల నష్టపరిహారం చెల్లించాలి

- ఏప్రిల్ 3న ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా
- రైతు సంఘం జిల్లా కార్యదర్శి భూక్య చందునాయక్



నవతెలంగాణ-జనగామ

నీరందక జిల్లాలో ఎండిన పంటలను ఇన్నిమరేషన్ చేసి ఎకరానికి రూ.50వేలు రైతులకు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్3 న ఆర్డీవో కార్యాలయం ఎదుట నిర్వహించు ధర్నాల జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి భూక్య చందు నాయక్ పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య అధ్యక్షతన నిర్వహించారు ఈ సమావేశంలో చందునాయక్ పాల్గొని మాట్లాడుతూ నీటిమట్టం పడిపోయి బోరు బావుల్లో నీరులేక ఎండుతున్న పంట పొలాలకు దేవాదుల ప్రాజెక్టు వరద కాలువల ద్వారా చెరువులు కుంటలు నింపి రైతుల పంటలు కాపాడాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా వేల ఎకరాలలో ఎండిపోతున్న రైతుల పంటలను ఏమ్యురేషన్ చేసి ప్రతి ఎకరాకు రూ.50వేల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా జనగామ జిల్లా లో దేవాదుల ప్రాజెక్టు ద్వారా వరద కాలువల ద్వారా జిల్లా వ్యాప్తంగా ఉన్న చెరువులు కుంటలను నింపి రైతుల పంటలను కాపాడాలన్నారు. జిల్లావ్యాప్తంగా కాలువల కోసం భూసేకరణ చేసి సంవత్సరాలు కడుస్తున్నప్పటికీ వాటిని పూర్తి చేయకపోవడం వలన రైతాంగానికి రెండువిధాలుగా నష్టం జరుగుతున్నదని, తక్షణమే పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను కాలువలను పూర్తి చేయాలని కోరారు.

గ్రామాల్లో తాగునీటి అవసరాల కోసం నీటి ఎద్దడి రాకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. అదేవిధంగా ఇప్పటికే జిల్లాలోని ఫర్టిలైజర్స్ షాపులలో కల్తీవిత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు గుట్టు చప్పుడు కాకుండా గ్రామాల్లో నిలువ ఉంచి రైతాంగానికి అధిక ధరలకు అమ్మి మోసం చేసే ప్రయత్నం ప్రారంభమైందన్నారు. జిల్లాలోని ఎరువులు, విత్తనాలు, ఫర్టిలైజర్ షాపులలో ఎన్ని రకాల మందులు రసాయనాలు, క్రిమిసంహారక మందులు వీటితోపాటు విత్తనాలు విక్రయిస్తున్నారో బోర్డు ఏర్పాటు చేసి, ఎంత ధరలకు అమ్ముతున్నారో, రోజువారి నిలువలు ఎంత ఉన్నాయో తెలుపుతూ సూచికను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ఇరిగేషన్ అధికారులు స్పందించి కాలువల ద్వారా చెరువులు కుంటలు నింపాలని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మాచర్ల సారయ్య, మంగ బీరయ్య, జిల్లా సహాయ కార్యదర్శి రమావత్ మీట్యానాయక్, జిల్లా కమిటీ సభ్యులు ఎడబోయిన రవీందర్ రెడ్డి, రాజవ్వ, నక్క యాకయ్య, లింగబోయిన కుమారస్వామి, సమ్మయ్య, పురుషుల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 27న తహసిల్ కార్యాలయం ఎదుట ధర్నాను జయప్రదం చేయండి



నవతెలంగాణ-జఫర్‌గడ్

ఈనెల 27న మండల తహసిల్దార్ కార్యాలయాల ముందు సీపీఐ(ఎం) మండల కమిటి ఆధ్వర్యంలో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సీపీఐ (ఎం) మండలకార్యదర్శి, మండల నాయకులు గుండెబోయిన రాజు, వడ్లకొండ సుధాకర్‌లు ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారంమండలంలోని షాపెల్లి గ్రామంలో స్థానికసమస్యలు పరిష్కరించాలంటూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పెద్దఎత్తున నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా గుండెబోయిన రాజు, వడ్లకొండ సుధాకర్‌లు మాట్లాడుతూ జిల్లా పార్టీ పిలుపులో భాగంగా మండలంలో ఉన్న అన్ని గ్రామాలలో స్థానిక సమస్యలు సర్వే చేయడం జరుగుతుంది. గ్రామాలలో సర్వే చేస్తున్న సందర్భంలో సర్వే బృందానికి అనేక స్థానిక సమస్యలు ప్రజల నుండి రావడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చి ఏ ఒక్క గ్యారెంటీ పూర్తిచేసిన పాపనా పోలేదని ఇందిరమ్మ ఇండ్లు రైతుబంధు రైతు రుణమాఫీ గ్యాస్ సబ్సిడీ ఉచిత కరెంటు రేషన్ కార్డులు అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

సర్పంచుల పదవులు పూర్తయి స్పెషల్ ఆఫీసర్ పాలనలో ఏ ఒక్క సమస్య పరిష్కారం కావడం లేదని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి చిత్తశుద్ధితో ప్రజా సమస్యల పరిష్కరించడం కోసం కషి చేయాలని కోరారు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన ఆరు గ్యారెంటీలు సంక్షేమ పథకాలను అమలు చేయాలని వారుప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలో ఎండిపోయిన వరి, మొక్కజొన్న ఇతర పంటలకు ఎకరానికి రూ.50 వేలు నష్టపరిహారం రైతులకు చెల్లించి ఆదుకోవాలని అన్నారు. గ్రామాల్లో పేరుకుపోయిన స్థానిక సమస్యలు పరిష్కారం కావాలంటే పోరాటం తప్ప మరో మార్గం లేదని ప్రజలందరూ 27న జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ప్రజలను కార్యకర్తలను వారుకోరారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యురాలు ఎండి షబానా, నక్క యాకయ్య, ముక్కెర రాజు, వడ్లకొండ రాజు, రమేష్, ఏర్పుల పెదరాములు, చిన్న రాములు, రాపర్తి రజిత, రాపర్తి లక్ష్మి, చొప్పరి వెంకటమ్మ, చిలువేరి మల్లేశం, ఎండి.శంషాద్దీన్, కొంతం అంజయ్య, అవధూత రాజు, అనుబంధ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

బడుగుల అభివృద్దే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం

నవతెలంగాణ-పర్వతగిరి

బడుగుల అభివృద్ధే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ అన్నారు.మండల కేంద్రంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చినగా హామీలను నెరవేరుస్తుందని,రాజీవ్ యువ వికాస్ ద్వారా చదువుకున్న యువతీ యువకులకు మంచి భవిష్యత్తు ఉంటుందని చెప్పారు. ఆరుగ్యారెంటీలు కచ్చితంగా అమలు చేస్తామని ఇచ్చిన మాట నిలబెట్టుకుంటామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అనేక సంక్షేమ పథకాలు పేద వర్గాలకు అందే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. రైతులకు,రైతు కూలీలకు, మహిళలకు, ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చి దేశంలోనే తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్ గా ఉండే విధంగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు.

ప్రతి అర్హునికి సంక్షేమ పథకాలు అందేవిధంగా మా నాయకులు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పనిచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి టౌన్ అధ్యక్షులు కూసం రామచందర్, యూత్ నాయకులు కొమ్ము రమేష్, సంతోష్ కుమార్, ఎస్టీ సెల్ నాయకులు లచ్చునాయక్, కిషన్ నాయక్, సాయికృష్ణ, మండ రవి, బోట్ల కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
బుధవారం | మార్చి 26, 2025 | www.navatelangana.com

మండలంలో అకాల గాలి దుమారం

నవతెలంగాణ-బయ్యారం:
మండలంలో ఆకస్మికంగా వాతావరణంలో కలిగిన మార్పులతో మంగళవారం అకాల గాలి దుమారం చెలరేగింది. దీంతో రైతన్నలు ఒక్కసారిగా అప్రమత్తమై కళ్లల్లో ఉన్న మిర్చి, మొక్కజొన్న, అపరాల పంటలను జాగ్రత్త పరుచుకున్నారు. ఒక్కసారిగా వచ్చిన గాలి దుమారంతో మామిడి తోటల్లో మామిడి కాయలు నేలకొరిగాయి. మండలంలోని ఏజెన్సీ ప్రాంతంలో కురిసిన వడగండ్ల వర్షానికి మొక్కజొన్న పంటలు స్వల్పంగా దెబ్బతిన్నాయి. దీంతో మండల రైతన్నలు పెద్ద నష్టం తప్పిందని ఊపిరి పీల్చుకున్నారు.



27న కేవీపీఎస్ మండల విస్తృతస్థాయి సమావేశం

● కన్వీనర్ బాణాల ఎల్లయ్య



నవతెలంగాణ-మరిపెడ
కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) మరిపెడ మండల విస్తృత స్థాయి సమావేశం ఈనెల 27న మరిపెడ మండల కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు మండల కన్వీనర్ బాణాల ఎల్లయ్య తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఏప్రిల్ నెలలో పూలే, అంబేద్కర్ జన జాతర, కులవివక్షపై ప్రత్యక్ష ప్రతిఘటన పోరాట కార్యాచరణ అంశాలపై ఈ సమావేశంనిర్వహించనున్నట్లు తెలిపారు. ఈసమావేశానికి జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి, జిల్లా ఉపాధ్యక్షులు జిన్న లచ్చన్న, ఉద్యమ నిర్మాణ బాధ్యులు హాజరుకానున్నారు. కావున కేవీపీఎస్ నాయకులు, సామాజిక కార్యకర్తలు, అభ్యుదయ వాదులు ఈసమావేశంలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

మంత్రులను కలిసిన బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు



● విదేశీ విద్యకు రూ.100 కోట్లు కేటాయించడంపై హర్షం

నవతెలంగాణ-తొర్రూర్
బ్రాహ్మణ విద్యార్థుల విదేశీ విద్యకు రూ.100 కోట్లు కేటాయించడాన్ని హర్షిస్తూ బ్రాహ్మణ అఫీషియల్స్ ప్రొఫెషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బ్రాహ్మణ ప్రతినిణులు మంగళవారం హైదరాబాద్‌లోని అసెంబ్లీలో రాష్ట్ర మంత్రులను మర్యాదపూర్వకంగా కలిశారు. తొర్రూరు వాసి, బోప్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వింజమూరి సుధాకర్ నాయకత్వంలో రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్రమంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ లతో ఉపముఖ్యమంత్రిని కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. అనంతరం బోప్వా రాష్ట్ర అధ్యక్షులు బీవీ సుశీల్ కుమార్, ప్రధాన కార్యదర్శి సుధాకర్‌లు మాట్లాడుతూ విదేశాల్లో ఉన్నత చదువులు చదవాలనుకునే ప్రతిభావంతులైన బ్రాహ్మణ విద్యార్థుల కోసం రూ. 100 కోట్లు కేటాయించడం హర్షనీయమన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం రూ.40 కోట్లు నిధులు మంజూరు చేయడం ఆహ్వానించదగిందన్నారు. ఈ పథకం ద్వారా బ్రాహ్మణ విద్యార్థులు గరిష్ఠంగా రూ.20 లక్షల వరకు బోధన రుసుస్త (ట్యూషన్ ఫీజు) పొందుతున్నారని తెలిపారు. పేద బ్రాహ్మణులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని, ఆరోగ్య కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇంటర్ డిగ్రీ విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించాలని కోరారు. దేవాదాయ, ధర్మాదాయ భూములను పరిరక్షించాలని కోరారు. విదేశీ విద్యా నిధులు మంజూరీకి కృషిచేసిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ శైలజ రామయ్యార్, బీఆర్ సుశీల్ కుమార్‌లకు కతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు రాంప్రసాద్, పీవీ రామచంద్రరావు, సీతారామయ్య రాంబాబు, శ్రీనివాస శర్మ, సంతోష్ కుమార్ శాస్త్రి, అలహరి శ్యాంసుందర్, తదితరులు పాల్గొన్నారు.

విద్యానభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

● కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్‌సింగ్



నవతెలంగాణ-మహబూబాబాద్
ఏకాగ్రత పట్టుదలతో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, మహబూబాబాద్ మండలంలోని ముత్యాలమ్మగూడెం ఆశ్రమ ఉన్నత పాఠశాల వసతి గృహం, గూడూరు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ హై స్కూల్ (ఈఎంఆర్ఎస్)ను సందర్శించారు. ఈసందర్భంగా ఆయన వసతి గృహంలోని కిచెన్, క్లాస్ రూమ్, డైనింగ్ హాల్, పరిసరాలను పరిశీలించారు. పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న సమయంలో వారికి ఎలాంటి ఇబ్బందులూ లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. పిల్లలు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని, మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్య బోధనలు అందించాలని సూచించారు. ప్రతీ సబ్జెక్ట్ వారిగా ప్రత్యేక శ్రద్ధ వహించి ఎలాంటి సందేహాలు ఉన్నా తీర్చాలని, స్టడీ అవర్‌లో ఉన్న పిల్లలతో స్వయంగా మాట్లాడుతూ ఏమైనా ఇబ్బంది ఉందా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని పిల్లలకు సూచించారు. అలాగే ప్రత్యేక అధికారులు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ అందరూ వసతి గృహాలను సందర్శించాలని సూచించారు. రాత్రి సమయాలలో నిరంతర విద్యుత్ ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఎలాంటి క్రిమి కీటకాలు, విషపురుగులు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. భోజనం సిద్ధం చేసే సిబ్బంది తగిన జాగ్రత్తలు పాటిస్తూ భోజనం సిద్ధం చేయాలని సూచించారు. ఈ తనిఖీల్లో కలెక్టర్ వెంట సంబంధిత వార్డెన్లు, ఉపాధ్యాయులు ఉన్నారు.

శ్రీధర్‌కుమార్ గిరిజనులకు మేలు చేయాలి



● విప్, ఎమ్మెల్యే రామచంద్రునాయక్
● ల్యాప్‌టాప్ అందజేత

నవతెలంగాణ-మరిపెడ
సరస్వతీపుత్రుడికి ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రునాయక్ చేతుల మీదుగా రూ.80 వేల విలువ గల ల్యాప్‌టాప్‌ను అందించారు. పూర్తి వివరాల్లోకి వెళితే మహబూబాబాద్ జిల్లా తానంచర్ల రెవెన్యూ పరిధిలోని తొప్ల తండాకు చెందిన తేజావత్ నెహ్రూ నాయక్ రెండో కుమారుడైన శ్రీధర్ కుమార్ బీహార్ రాష్ట్రంలోనే పాట్నా జిల్లా కేంద్రంలో ఎన్ఐటి రెండో సంవత్సరం చదువుతున్నాడు. శ్రీధర్‌కుమార్‌కు గిరిజన సంక్షేమ శాఖ తరపున మంగళవారం హైదరాబాద్‌లోనే రామచంద్రునాయక్, ఐటీడీఏ జేడీ కొండలరావు ల్యాప్‌టాప్‌ను అందించారు. శ్రీధర్ కుమార్ ఒకటి నుంచి 10వ తరగతి వరకు వరంగల్ జిల్లా కేంద్రంలోని మామునూరులోని ఏకశిలా పాఠశాలలో చదువుకొని 10/10 గ్రేడింగ్ పాయింట్లు, అంతేకాకుండా హనుమకొండలోనే ఏకశిలా కళాశాలలో ఇంటర్ చదివి1000 మార్కులకు 986 మార్కులు జై మెయిన్స్ లో ఉత్తమ ర్యాంకు సాధించి బీహార్‌లోనే పాట్నాలో ఎన్ఐటిలో సీటు సాధించాడు. ఈసందర్భంగా విప్ మాట్లాడారు. గిరిజన పుత్రుడైన శ్రీధర్ కుమార్ ఉన్నతంగా చదివి గిరిజనులకు మేలు చేయాలని ఆకాంక్షించారు.

స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు

● జిల్లాలో 11263 సంఘాలకు రూ:2129.48 కోట్లు



నవతెలంగాణ -మరిపెడ
గత ఎన్నికల్లో వడ్డీ లేని రుణాలు చెల్లిస్తామని స్వయం సహాయక సంఘాలకు ఇచ్చిన మాట ప్రకారంగా వారికి వడ్డీ లేని రుణాలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసినట్లు సమాచారం. 2024-2025 ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో 11263 సంఘాలకు గాను రూ:21 కోట్ల 29 లక్షల 48 వేల మంజూరైనట్లు జిల్లా అధికార వర్గాల ద్వారా తెలిసింది. ప్రభుత్వ లెక్కల ప్రకారం చిన్న గూడూరు మండలంలో 248 సంఘాలకు రూ.48 లక్షలు, దంతాలపల్లి మండలంలో 661 సంఘాలకు రూ.154.78, డోర్నకల్ మండలంలోని 689 సంఘాలకు రూ.126.10, కురవి మండలంలోని 1083 సంఘాలకు రూ.223.74, మరిపెడ మండలంలో 797 సంఘాలకు రూ.133.04 లక్షలు, నరసింహులపేట మండలంలో 536 సంఘాలకు రూ.98.81 వేలు, బయ్యారం మండలంలో 812 సంఘాలకు రూ.141.60, గార్ల మండలంలో 638 సంఘాలకు రూ.99.81, గూడూరు మండలంలో 877 సంఘాలకు రూ.138.70, కేసముద్రం మండలంలో 1314 సంఘాలకు రూ.298.58, మహబూబాబాద్ మండలంలో 643 సంఘాలకు రూ.116.04, నెల్లికుదురు మండలంలో 870 సంఘాలకు రూ.178.64, గంగారం మండలంలో 168 సంఘాలకు రూ:15.41, కొత్తగూడ మండలంలో 486 సంఘాలకు రూ.60.51, పెద్ద వంగర మండలంలో 551 సంఘాలకు రూ.119.85, తొర్రూర్ మండలంలో 890 సంఘాలకు రూ.178 .01 లక్షలు డ్వాక్రా సంఘాల ఖాతాలో జమ అయినట్లు జిల్లా అధికారులు తెలిపారు.



ఎమ్మెల్సీ రవీందర్‌రావుకు సన్మానం

నవతెలంగాణ-మహబూబాబాద్
ఎడ్యుకేషన్ టూర్ లో భాగంగా ఆఫ్రికా పర్యటనకు వెళ్లి మూడు దేశాలలో పర్యటించి మహబూబాబాద్‌లోని వారి నివాసానికి వచ్చిన సందర్భంగా ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్‌రావును మహబూబాబాద్ జిల్లా మాజీ జడ్పీ కో-ఆప్షన్ సభ్యులు ఎండీ.మహబూబ్ బాషా ఘనంగా సన్మానించారు మంగళవారం మానుకోటలో ఆయన గృహానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా రవీందర్ ఆఫ్రికా అనుభవాలు, విశేషాలు ఆయా దేశాల్లో ప్రజల స్థితిగతులు, జీవనాధారం పరిపాలన పాడి పరిశ్రమలు, వ్యవసాయం వంటి అనేక అంశాలను చర్చించారు. ఈకార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ మారినేని వెంకన్న, నాయకులు మారినేని రఘు, అమీర్ ఖాన్ ఫజల్ ఖాన్‌లు పాల్గొన్నారు.

రబీ సీజన్ ముగిసినా 'రైతు భరోసా' ఏది..?

● సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్‌రెడ్డి



నవతెలంగాణ-మరిపెడ
రబీ సీజన్ పూర్తవుతున్నప్పటికీ రైతు ఖాతాలో "రైతు భరోసా" డబ్బులు జమ చేయకపోవడం ప్రభుత్వ లోప భూయిష్ట విధానాలకు నిదర్శనమని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి విమర్శించారు. మరిపెడ మండల కేంద్రంలో జరిగిన సీపీఐ సమావేశంలో సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం స్పష్టమైన విధానాలను వెలువరించకుండా అగమ్య గోచరమైన విధానాలతో మాటలకు చేతలకు పొంతన లేకుండా పోతుందని "రైతు భరోసా" ఎన్ని ఎకరాల వరకు, ఎప్పటి వరకు ఇస్తారో స్పష్టమైనటువంటి విధానాన్ని వెలువరించ కపోవడం దురదృష్టకరమన్నారు.రెండు లక్షల రుణమాఫీ పై మంత్రులు ఒక్కొక్కసారి ఒక్కొక్క మాటతో రైతులను అయోమయంలో పడేయడం, మిరప రైతులకు సరైన మద్దతు ధర లేక విలవిలలాడుతున్న పట్టించుకున్నటువంటి నాథుడే లేకపోవడంతో వ్యవసాయ రంగం పట్ల ఈప్రభుత్వానికి స్పష్టమైన విధానం లేదని విమర్శించారు. మాటలతో ప్రభుత్వ పాలన చేయాలని చూడడం కాకుండా ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు పరచడానికి ప్రణాళిక బద్ధమైన విధానాలను అవలంభించాలని హితవు పలికారు. ఈసమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ, అబ్దుల్ రషీద్, పోలేపాక వెంకన్న, మల్లెపాక యాకన్న, తదితరులు పాల్గొన్నారు.

కొండలమ్మ జాతర గోడపత్రిక ఆవిష్కరణ

నవతెలంగాణ-గార్ల:
ఉగాది పర్వదినాన్ని పురష్కరించుకొని ఈనెల 28 నుండి 31 తేదీ వరకు మండలంలోని పినిరెడ్డిగూడెం గ్రామంలో కొండలమ్మ దేవాలయంలో జరిగే జాతర ఉత్సవాలను జయప్రదం చేయాలని ఆలయ కమిటీ అధ్యక్షులు బి.మల్లేశం పిలుపునిచ్చారు. స్థానిక ఆలయ ప్రాంగణంలో కొండలమ్మ జాతర గోడ పత్రికను ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తుల ఆధ్వర్యంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకతీయుల కాలంలో నిర్మించబడిన కొండలమ్మ దేవాలయం లో ఉగాది పండుగను పురస్కరించుకొని గత 51 సంవత్సరాలుగా అమ్మవారి జాతర నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. ఈ జాతరకు ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల భక్తులు పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటారని చెప్పారు. ఈ నెల 28వ తేదీన ఎడ్ల బండ్ల ప్రభల ఊరేగింపు, 29న పూర్ణకుంభం దేవత ఆరాధన, 30న నైవేద్యం సమర్పణ మహా జాతర, 31న భజన, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు బీరవెల్లి లక్ష్మారెడ్డి, శ్రీనివాసరావు, పోలంపల్లి ఎల్లయ్య కొండపల్లి కొండల్‌రావు, పూణెం రమణ, పూనెం వెంకన్న, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.



ఎల్ఆర్ఎస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

● జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో

నవతెలంగాణ-తొర్రూర్
ఎల్ఆర్ఎస్ పథకానికి ప్రభుత్వం 25 శాతం రిబేటు ఇచ్చిందని లబ్ధిదారులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో పిలుపునిచ్చారు. మంగళవారం తొర్రూర్ మున్సిపల్ పరిధిలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కాలేజ్‌లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టంగా ప్రవేశపెట్టిన (ఎల్ఆర్ఎస్) పథకం ద్వారా ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని, అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఆస్తి పన్ను, నల్ల పన్నులు వంద శాతం వసూలు చేసి గ్రామపంచాయతీ, మున్సిపల్ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్, సంబంధిత విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్‌ను అందరూ సద్వినియోగం చేసుకోవాలి

● అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో
● వెలికట్టే జీపీ ఆకస్మిక తనిఖీ..

నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్



రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఎల్ఆర్ఎస్ పథకం ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని మహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు. మంగళవారం మండలంలోని వెలికట్టే గ్రామపంచాయతీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు మిగిలిపోయిన లబ్ధిదారులకు గ్రామపంచాయతీ సిబ్బంది సమాచారం అందించి ఫీజు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో పూర్ణచందర్‌రెడ్డి, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ బషీర్, సిబ్బంది వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వారం రోజుల్లో ఇంటి పన్నులు చెల్లించాలి..

● మున్సిపల్ కమిషనర్ కె.నరేష్‌రెడ్డి



నవతెలంగాణ-మరిపెడ
మరిపెడ పురపాలక సంఘం పరిధిలో బకాయిపడ్డ ఇంటి పనులను వెంటనే చెల్లించాలని మరిపెడ మున్సిపల్ కమిషనర్ కె.నరేష్ రెడ్డి పట్టణ వ్యాపారస్తులను కోరారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలో ప్రముఖ వ్యాపారస్తులు మాజీ కౌన్సిలర్ ఉప్పల నాగేశ్వరరావు తన బాకాయిని మున్సిపల్ అధికారులకు చెల్లించారు. ఈసందర్భంగా వారికి కమిషనర్ రశీదు అందజేశారు. వారం రోజులు గడువు ఉందని ఇప్పటికైనా పట్టణ వ్యాపారస్తులు మున్సిపాలిటీ ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని బకాయి పడ్డ ఇంటి పనులను వెంటనే చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన కోరారు.

● ఇంటి పన్ను చెల్లించని దుకాణం సీజ్
మున్సిపాలిటీ పట్టణంలో మేయిన్ రోడ్ లో ఉన్న ధారం జ్యోతి బకాయి చెల్లించాలని మున్సిపల్ సిబ్బంది ఎన్నిసార్లు పోయి అడిగినా స్పందించలేదని, మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు ఈషాపును సీజ్ చేస్తున్నట్లు వార్డు ఆఫీసర్ గుర్రాల రాములు తెలిపారు. ఈకార్యక్రమంలో కార్యాలయం సిబ్బంది ఏకలవ్య, జ్యోత్స్న, మంగీలాల్, జానయ్య, శ్రీకాంత్, తదితరులు ఉన్నారు.




రోడ్డు ప్రమాద బాధితులకు తిరుపతిరెడ్డి చేయూత

● ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ- తొర్రూర్‌రూరల్
ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన, తీవ్రంగా గాయపడ్డ బాధితులకు తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి అండగా నిలిచి వారి కుటుంబాలకు ఆర్థిక సాయాన్ని అందజేశారు. మండలంలోని చర్లపాలెం గ్రామానికి చెందిన కూలీలు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదానికి గురై జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిలో వైద్య చికిత్స పొందుతున్న 15 కుటుంబాలు, చర్లపాలెం గ్రామంలో 3 కుటుంబాలకు పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిల ఆదేశాల మేరకు పరామర్శించి 18 మంది బాధితులకు ఆర్థికసాయాన్ని అందజేశారు. ఈసందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ఉపాధి కోసం కూలీ పనికి వెళుతున్న క్రమంలో ప్రమాదవశత్తు ఆటో బోల్తా పడి ఒకరు మృతి చెంది, పలువురికి తీవ్రంగా గాయాలు కావడం బాధాకరమన్నారు. ఈ సంఘటన తనను ఎంతో బాధ వేసిందన్నారు. రోడ్డు ప్రమాద బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్య అధికారులను కోరినట్లు తెలిపారు. బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. సంఘటన బాధితులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, కాంగ్రెస్ నాయకులు అనుమాండ్ల నరేందర్‌రెడ్డి, మెరుగు మల్లేశంగౌడ్, తూనం శ్రావణ్ కుమార్, ధర్మారపు మహేందర్, శ్రీనివాస్, నాగిరెడ్డి, పెద్ది ప్రవీణ్ గౌడ్, అబ్బాస్, చంటి తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి


● కాంగ్రెస్ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి
● రూ.15 లక్షలతో సీసీ రోడ్ల పనులు ప్రారంభం



నవతెలంగాణ-మరిపెడ
ప్రజా ప్రభుత్వంలో రాజకీయాలకతీతంగా గ్రామాలను అభివృద్ధి చేస్తామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి అన్నారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం అబ్బాయి పాలెం గ్రామంలో మంగళవారం సీసీ రోడ్డు పనులకు అధికారులు గ్రామ ప్రజలతో కలిసి పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివద్ధే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా రూ.15 లక్షల నిధులు మంజూరైన రోడ్డు పనులను నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ అజయ్, పంచాయతీ కార్యదర్శి బొమ్మ రెడ్డి శ్రీలక్ష్మి, ఫీల్డ్ అసిస్టెంట్ రాయల రవి, కారోబార్ అలువాల యాదగిరి, పీఏసీఎస్ డైరెక్టర్ జినక ఏక స్వామి, మాజీ ఎంపీటీసీ బానోత్ బుజ్జి, గ్రామస్తులు దుస్స మార్ కొండయ్య జినక వీరయ్య జిన్నా భిక్షం, జిన్న లచ్చయ్య అలువాల శ్రీనివాస్, షరీఫ్, బాలు నాయక్, బోడ రవి, సోమ్లానాయక్, బోయిని వెంకన్న, శ్రీనివాస్, జినక పరశురాములు, జినక ఉపేందర్, రాజా తదితరులు ఉన్నారు.

మండలంలో భారీ వర్షం..

● చల్లబడిన వాతావరణం



నవతెలంగాణ-గార్ల:
మండలంలో పలుచోట్ల భారీ వర్షం కురిసింది. మంగళవారం మధ్యాహ్నం మూడు గంటల నుండే చల్లటి వాతావరణంతో వర్ష కాలాన్ని తలపిస్తున్నట్టుగా వర్షం కురిసింది. పలుచోట్ల ఉరుములు, మెరుపులతో వర్షం కురవడంతో ఇప్పటి వరకు తీవ్రమైన ఎండలతో అధిక ఉష్ణోగ్రతలతో ఇబ్బందులు పడ్డ ప్రజలు ఆకాలంగా కురిసిన వర్షం కారణంగా చల్లటి వాతావరణం ఏర్పడడంతో ప్రజలు తీవ్రమైన ఎండలకు కాస్త ఊపిరి పీల్చుకున్నారు. కాగా అక్కడ అక్కడ చిరు జల్లులు పడ్డాయి.

న్యాయవాదులపై జరిగే దాడులు న్యాయవ్యవస్థపై జరిగే దాడులే

తొర్రూర్ బార్ అసోసియేషన్

నవతెలంగాణ-తొర్రూర్
హైదరాబాద్‌లో కేసు ఎందుకు వాదిస్తున్నావని ఒక దుండగుడు ఇజ్రాయిల్ అను న్యాయవాది హత్య న్యాయవ్యవస్థకే తీవ్ర అపాయమని తొర్రూర్ బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ గణపురం. రామకృష్ణ అన్నారు. మంగళవారం స్థానిక కోర్టు ఆవరణలో న్యాయవాదులు ప్లే కార్డులు ప్రదర్శిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి సంఘటనల వల్ల సమాజం ఎటువైపు వెలుతుందో ప్రజలు ఆలోచించుకోవాలని, ఈపరిణామాలు సామాన్య ప్రజల్లో అభద్రతా భావం పెంచేవిదంగా, న్యాయ వ్యవస్థపై నమ్మకం సన్నగిల్లేలా ఉంటుందని అందుకు రాష్ట్రంలోనూ, దేశంలోనూ జరిగే ఇటువంటి సంఘటనలే నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. న్యాయవ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న న్యాయవాదులపై నిత్యం జరుగుతున్న దాడులు అమానవీయమని, భాద్యులైన ముద్దాయిని తక్షణమే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలను మా న్యాయవాదులు ఉపేక్షించేది లేదని, దేశంలో ఏ వర్గం నుండి ఎక్కడ అన్యాయం జరిగినా ఐక్యతతో న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు వల్లపు మధుసూదన్, ముకుందారావు, పొడకంటి యాకాంబ్రం, రఘురామ్‌రెడ్డి, వల్లపు అయిలోని, బానోతు లాలు, ధరావత్ నగేష్, జెల్ల భాస్కర్, బాషిపంగు వెంకటేశ్వర్లు, యాకేందర్, నర్కుటి గోపాల్, గంపల ప్రవీణ్, జె. వెంకటేశ్వర్లు, సంకినేని సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కజొన్న పంట పరిశీలన



నవతతెలంగాణ-బయ్యారం:
మండల పరిధిలోని బీరోని మడవ గ్రామంలో ఆకస్మికంగా కురిసిన అకాల వడగండ్ల వానకు దెబ్బతిన్న మొక్కజొన్న పంటను మంగళవారం మండల వ్యవసాయాధికారి బానోతు రాంజీ, వ్యవసాయ విస్తరణాధికారి శిరీషలు మంగళవారం పరిశీలించారు. ఈసందర్భంగా రాంజీ నాయక్ మాట్లాడుతూ పంట నష్టపోయిన అంచనా ఆధారంగా రైతులను అడిగి గుగులోతు వీరన్న, గుగులోతు రాంబాబు, గుగులోతు గణేష్ మొక్కజొన్న పొలాలను పరిశీలించడం జరిగిందని తెలిపారు. ఇతర రైతుల పొలాలను ఆధారంగా ప్రాథమిక నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి పంపించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీలో వాటర్ ప్లాంట్‌కు మరమ్మత్తులు



నవతెలంగాణ-మరిపెడ
గత సంవత్సరం నుండి పనిచేయకుండా ఎలాంటి మరమ్మత్తులకు నోచుకోకుండా నిరుపయోగంగా ఉన్న వాటర్ ప్లాంటేషన్ ను సోమవారం ఏటకేలకు అధికారులు నిర్లక్ష్యాన్ని వీడి మరమ్మతులు చేపట్టారు. మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం గిరిపురం క్రాస్ రోడ్‌లో ఉన్న కస్తూరిబా గాంధీ గురుకుల విద్యాలయంలో సుమారు 200 మంది విద్యార్థులు ఉన్నారు. ఇటీవల జిల్లా కలెక్టర్ ఆపాఠశాలను తనిఖీ చేసి పరిశీలించారు. ఈసందర్భంగా నిరుపయోగంగా ఉన్న వాటర్ ప్లాంట్‌ను పరిశీలించగా మరమ్మత్తులకు మోక్షం కలిగింది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులు వాటర్ ప్లాంట్ తో పాటు, లాట్రిన్, బాత్‌రూమ్‌లకు మైనర్ రిపేర్లు చేసినట్లు తెలిపారు. రిపేర్ చేయడానికి ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్ శ్రీలత కృషిని విద్యార్థిని తల్లిదండ్రులు అభినందిస్తున్నారు.

మద్యానికి బానిసై యువకుడు మృతి



నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్
మండలంలోని చీకటాయపాలెం గ్రామానికి చెందిన పాండవుల యాకయ్య (34) గత కొన్ని రోజులుగా మద్యానికి బానిసై తరుచూ రోడ్ల వెంట తిరుగుతూ అప్పుడప్పుడు ఇంట్లో చెప్పకుండా బయటికి వెళ్లిపోతూ ఉండేవాడు. ఇట్టి క్రమంలో సోమవారం ఉదయం కొత్తపల్లి నుండి మద్యం సేవించి నడుచుకుంటూ వస్తున్న క్రమంలో మడిపల్లి శివారు సోమవారం కుంటతండా శివారు నందు గల చెట్టు కింద సేదతరుతుండగా సరైన ఆహారం, తాగు నీరు తాగకపోవడంతో చనిపోయి ఉన్నాడని తల్లి పాండవుల సాలమ్మ ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేయడం జరుగుతున్నదని ఎస్ఐ ఉపేందర్ తెలిపారు.

నవతెలంగాణ

మహబూబాబాద్

6

బుధవారం | మార్చి 26, 2025 | www.navatelangana.com

శాస్త్ర సాంకేతిక రంగాల్లో రాణించాలి

ప్రధానోపాధ్యాయులు బి.నరసింహారావు



నవతెలంగాణ-మహబూబాబాద్

విద్యార్థులు భవిష్యత్తులో శాస్త్ర సాంకేతిక రంగాల్లో రాణించాలని డోర్నకల్ జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు బి. నర్సింహారావు అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీఎం శ్రీ పథకం లో భాగంగా విద్యార్థులుగా నున్న యువ విజ్ఞాన శాస్త్ర, గణిత శాస్త్ర వేత్తలతో ఇంటరాక్షన్ మీటింగ్ ప్రధానోపాధ్యాయులు బి.నరసింహారావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో తమ విద్యార్థులందరూ రాణించాలని తాము కోరుకుంటు న్నామని అందులో భాగంగా విద్యార్థులలో గణితం, సైన్స్‌లలో అత్యున్నత ప్రతిభా పాటవాలు ప్రదర్శిస్తున్న 75 మందికి ప్రత్యేక శిక్షణ, సహకారం అందించడం, నూతన ఆవిష్కరణలకు రూపకల్పన చేయడం కోసం తాము ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లుగా తెలిపారు. ఈసమావేశంలో జి.మంజులత, జె.గ్రెసెమ్మ, ఎ.రమేష్, సాయెబ్ అలీ, ఎ.వెంకటేశ్వర్లు, శ్యామల మాలతి పాల్గొన్నారు.

వరంగల్



ఎస్సీ వర్గీకరణ ఆమోదంపై అంబేద్కర్ సంఘం హర్షం

నవతెలంగాణ-వర్ధన్నపేట

ఎస్సీ వర్గీకరణ అమలుకై రెండు తెలుగు రాష్ట్రాల శాసన సభలో ఏక గ్రీవంగా ఆమోదించడం పట్ల తెలంగాణ అంబేద్కర్ సంఘం తరపున హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు. సమాన అవకాశాలు వనరులు ఉండటమే సామజిక న్యాయమన్నారు. వర్గీకరణ అమలుకై కృషి చేసిన ముఖ్య మంత్రులు రేవంత్ రెడ్డి, చంద్రబాబు నాయుడులకు సహకరించిన అన్ని పార్టీల నాయకులుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈవిలేకరుల సమావేశంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం వరంగల్ జిల్లా కన్వీనర్ తాటికాయల వివేకానంద, కో-కన్వీనర్ జంగిలి భాస్కర్, వర్ధన్నపేట మండల అధ్యక్షులు మంద అమరేందర్, అంబేద్కర్ సంఘం నాయకులు మరుపట్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రాలు

ఎంపీడీవో శంకర్ నాయక్

నవతెలంగాణ-పర్వతగిరి



దాహార్తిని తీర్చేందుకు చలి వేంద్రాలు ఏర్పాటు చేసుకోవాలని ఎంపీడీవో శంకర్ నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు మంగళవారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఎంపీవో పాక శ్రీనివాస్, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎస్.రఘు, జీపీ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

విద్యావనరుల కేంద్రం కార్యాలయానికి బీరువా బహుకరణ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని బూర్గుమల్ల ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మడత శ్రీనివాస్ మంగళవారం మండల విద్యావనరుల కేంద్రం (ఎమ్మార్సీ) కార్యాలయానికి బీరువాను బహుకరించారు. ఈ సందర్భంగా మండల విద్యా శాఖాధికారి గాయపు లింగారెడ్డి మాట్లాడుతూ బీరువాను బహుకరించినందుకు శ్రీనివాస్‌కు అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో పర్వతగిరి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు పాక రమేష్, చౌటపల్లి ప్రధానోపాధ్యాయులు ఆచార్య ప్రద్యుమ్న, ఎమ్మార్సీ సిబ్బంది శిల్ప, సీసీవో గారే జయరాజ్, సీఆర్‌పీలు ప్రవీణ్, శ్రీనివాస్ బూర్గుమల్ల పాఠశాల ఉపాధ్యాయులు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులు బానిసలు కాదు.. భావితరాలకు బాటలు..

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో మంగళ వారం నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ చిల్డ్రన్స్ ఉమెన్స్ ఎంపవర్‌మెంట్ ఆర్గనైజేషన్ ఫౌండర్ చైర్మన్ ఎండి మొహనుద్దీన్ ఆదేశాల మేరకు యూపీఎస్ అమీనాపురం ప్రభుత్వ పాఠశాలలో ఒకటో తరగతి నుండి 5వ తరగతి వరకు విద్యార్థిని విద్యార్థులకు పోషక ఆహారం, శుభ్రత పరిశుభ్రత, అవగాహనతోపాటు విద్యార్థిని విద్యార్థులకు నోట్ బుక్, పెన్ను, పెన్సిల్, రేజర్, రబ్బర్ ఎన్‌హెచ్‌ఆర్‌సీ అండ్ డబ్ల్యు ఈవో కేసముద్రం మండల ప్రెసిడెంట్ సోమారపు శ్రీరాములు, జన్ను శ్రీనివాస్, కాసు సతీష్ టీం ఆధ్వర్యంలో నిర్వహించారు. జరిగినది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్టేట్ ప్రెసిడెంట్ సెక్రటరీ కుమ్మరి సంపత్, విలాసారం త్రివిక్రమ్ కోశాధికారి,స్టేట్ వైస్ ప్రెసిడెంట్ బెల్లంకొండ శ్రీనివాసరావు, మహిళా విభాగం వైస్



ప్రెసిడెంట్ కొండపాక దేవిలు హాజరయ్యారు. బెల్లంకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ యువత విద్యార్థి దశ నుండే చదువుతోపాటు ఆటలు, శిక్షణా, క్రమశిక్షణ అవలంభిస్తూ ఉపాధ్యాయులు నేర్పినటువంటి పాఠాలను శ్రద్ధతో నేర్చుకుంటూ సమాజంలో జరుగుతున్నటువంటి చెడును దూరం చేసే విధంగా, దేశాభివృద్ధి కోసం తల్లిదండ్రులు పిల్లలపై కన్నటువంటి కలలను నిజం చేసే విధంగా చదువులు సాధించి గొప్ప స్థానంలో నిలబడి చూపించాలన్నారు. విద్యార్థిని విద్యార్థులకు శుభ్రత పరిశుభ్రత పై అవగాహన తిమ్మంపేట ఎంఎల్‌హెచ్‌పీ డాక్టర్ ప్రత్యూష వివరించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన వారికి కేసముద్రం మండల ఎన్‌హెచ్‌ఆర్‌సీ అండ్ డబ్ల్యూఈవో సోమరపు శ్రీరాములు వారికి శాలువాలతో సత్కరించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు రాష్ట్ర, జిల్లా, మండల కార్యవర్గ సభ్యులు భోజనాలు అందించారు. ఈకార్యక్రమంలో అమీనాపురం యూపీఎస్ ప్రధాన ఉపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, హన్మకొండ జిల్లా ప్రెసిడెంట్ వి.గోవర్ధన్ రాజేష్, జాయింట్ సెక్రెటరీ దొమ్మటి రవీందర్, మహిళా విభాగం దేవి, కొడపాక దేవి, మోరి, అమరావతి, సరిత, అంజనీదేవి, హెల్త్ డిపార్టుమెంట్ ఎఎన్ఎం యాకమ్మ, ఆశ మహేశ్వరి, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.



లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు

డీఎంహెచ్‌వో డాక్టర్ సాంబశివరావు

స్కానింగ్ సెంటర్ల తనిఖీ..

నవతెలంగాణ-నర్సంపేట

లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే చట్ట ప్రకారంగా చర్యలు తీసుకుంటామని డీఎంహెచ్‌వో డాక్టర్ బి.సాంబశివరావు అన్నారు. మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఖానాపూర్, పీసీపీ ఎన్‌డీటీ స్కానింగ్ కేంద్రాలలో తనిఖీ చేపట్టారు. ఖానాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రికార్డులను పరిశీలించి సిబ్బంది సమయపాలన, హాజరు పట్టికను పరిశీలించి తగు సూచనలు చేశారు. అనంతరం సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి ఆరోగ్య మహిళా క్లినిక్ ద్వారా అందించు సేవల గురించి, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలన్నారు. ప్రతి ఉద్యోగి తన ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తిస్తూ ప్రజలకు సేవలు అందించాలన్నారు. విధుల పట్ల సమయపాలన పాటించాలని ఆదేశించారు. ప్రతి ప్రైవేటు క్లినిక్ లు, ఆసుపత్రులు తప్పనిసరిగా క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ ప్రకారం రిజిస్ట్రేషన్ చేసుకొని అందులో రికార్డ్స్ లను సక్రమంగా పేర్కొనాలన్నారు. ఈకార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర అధికారి డాక్టర్ అరుణ్, మాత శిశు సంరక్షణ అధికారిని డాక్టర్ అర్చన, డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో అనిల్ కుమార్, నాగరాజు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.



ఉపాధ్యాయులకు రెమ్యునరేషన్ వెంటనే చెల్లించాలి: టీపీటీఎఫ్

నవతెలంగాణ-మహబూబాబాద్

సమగ్ర ఇంటింటి సర్వే చేసిన ఎన్యుమరేటర్స్, సూపర్వైజర్‌లకు రెమ్యూనరేషన్ వెంటనే చెల్లించాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బాలాజీ రమేష్ కోరారు. మంగళ వారం జిల్లా ముఖ్య గణాంక అధికారి కె.విజయలక్ష్మికి టీపీటీఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి రాచకొండ ఉపేందర్, సీరోలు మండల ప్రధాన కార్యదర్శి సజ్జనము విద్యాసాగర్, వెంపటి విజయరాజ్, పి.రమేష్, రహీముద్దీన్, అమితాబ్‌లు పాల్గొన్నారు.

మార్చి 29న చలో మానుకోటను జయప్రదం చేయండి

లంబాడ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు బోడ రమేష్

నవతెలంగాణ-తొర్రూర్

గిరిజనుల హక్కుల సాధనకై మార్చి 29న చలో మానుకోట కార్యక్రమాన్ని గిరిజనలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని లంబాడ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు బోడ రమేష్ నాయక్ పిలుపునిచ్చారు. మంగళవారం తొర్రూరు పట్టణ కేంద్రంలో చలో మానుకోట కార్యక్రమం కరపత్రాలను గిరిజనులతో కలిసి ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో ఎల్ హెచ్‌పీ ఎస్ నాయకులు గిరి నాయక్, పాలిశెట్టి శ్రీనివాసరావు, గిరిజనులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



మార్కెట్‌లో.. కొనుగోళ్లు చెపట్టాలి

ఎఐసీటీయూ వినతి

నవతెలంగాణ-కేసముద్రం రూరల్:

కేసముద్రం మండలం స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రత్యేక హోదా కార్యదర్శి అమరలింగేశ్వరరావుకు మంగళవారం వినతి పత్రంఅందజేశారు. ఈసందర్భంగా ఎఐసీటీయూ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ వ్యాపారస్తులు రైతుల సరుకులను వే బ్రిడ్జ్ ద్వారా కొనుగోలు చేయడం మూలంగా బండి హమాలీలు నష్టపోతున్నారని కాబట్టి వారు మిల్లులకు, కంపెనీలకు బస్తాల తోలకం చేస్తున్న సరుకు లలో సగం రూపాయలు బస్తా ఒక్కంటికి రూ.6-38పైసల చొప్పున మార్కెట్ పాలకమండలి, అధికారులు ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు, అమలు చేయించనిచో వ్యవసాయ మార్కెట్‌లోనే కొనుగోలు జరపాలన్నారు. అన్నారు. కేసముద్రం వ్యవసాయ మార్కెట్ ప్రధానమంత్రి ఎక్స్ లెన్స్ అవార్డు పొందిన మార్కెట్ కాబట్టి వ్యవసాయ మార్కెట్‌లో పనిచేస్తున్న కార్మికులందరికీ ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన మార్కెట్ ఆదాయం నుండి కట్టాలని ఆ విధంగా అమలయ్యే విధంగా పాలకమండలి చేయాలన్నారు. లేనిఎడల వీటి సాధన కొరకు దశలవారి పోరాటాలు చేపడతామన్నారు. ఈకార్యక్రమంలో సామ వెంకన్న, ఆంగోతు బిల్యా, సామ ప్రభాకర్‌రెడ్డి, బానోతు కిషన్, సామ శ్రీనివాస్‌రెడ్డి, ఆంగోత్ లక్ష్మణ్, సింగిరెడ్డి కర్ణాకర్, సీతారాములు, ఎఐసీటీయూ జిల్లా కోశాధికారి బొల్లోజు రామ్మోహనచారి, బండి హమాలీలకు మద్దతుగా హమాలి పెద్దమనుషులు వేల్పుల వెంకన్న, పయ్యావుల వెంకన్న, బానోతు ఈసుపుల్లన్న, నామాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

బిజినెస్



భారత జీడీపీ అంచనాలకు కోత

2025-26లో 6.5 శాతమే

ఎస్అండ్‌పీ గ్లోబల్ అంచనా

న్యూఢిల్లీ : భారత జీడీపీ అంచనాలకు ఎస్అండ్‌పీ గ్లోబల్ రేటింగ్స్ కోత పెట్టింది. వచ్చే ఆర్థిక సంవత్సరం (2025-26)లో భారత వృద్ధి రేటు 6.5 శాతానికే పరిమితం కావొచ్చని అంచనా వేసింది. అమెరికా టారిఫ్ విధానాలు వర్ధమాన దేశాలపై ప్రతికూల ప్రభావం చూపనుందని విశ్లేషించింది. ఈ నేపథ్యంలోనే భారత వినిమయ డిమాండ్‌ను దెబ్బతీయనుందని పేర్కొంది. "2026 మార్చి 31తో ముగియనున్న ఆర్థిక సంవత్సరంలో భారత జీడీపీ 6.5 శాతానికి పరిమితం కావొచ్చు. ఇంతక్రితం ఈ అంచనా 6.7 శాతంగా ఉంది. వచ్చే వర్షాకాలం సీజన్ సాధారణంగా ఉండొచ్చు. అదే విధంగా కమోడిటీ, చమురు ధరలు సానుకూలంగా నమోదు కావొచ్చు." అని ఎస్అండ్‌పీ పేర్కొంది. "ఆసియా, పసిఫిక్ రీజియన్‌లోని సెంట్రల్ బ్యాంక్ వడ్డీ రేట్లను తగ్గించొచ్చని అంచనా. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా మరో 75-100 బేసిస్ పాయింట్ల మేర వడ్డీ రేట్లను కోత పెట్టొచ్చు. అహార ధరలు తగ్గొచ్చు. వచ్చే 2025-26లో రిటైల్ ద్రవ్యోల్బణం 4 శాతంగా ఉండొచ్చు." అని ఎస్అండ్‌పీ తెలిపింది.

ఆర్‌బీఐ ఇటీవల విధాన సమీక్షలో రెపోరేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించి 6.50 శాతం నుంచి 6.25 శాతానికి కోత పెట్టింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25)లో భారత జీడీపీ 6.4 శాతానికి పరిమితం కావొచ్చని ఇటీవల నేషనల్ గణంకాల శాఖ (ఎన్ఎస్ఒ) అంచనా వేసింది. ఇది నాలుగేండ్లలోనే అత్యంత కనిష్ట స్థాయి కావడం ఆందోళనకరం. ఇంతక్రితం 2023-24లో జీడీపీ 8.2 శాతం పెరిగింది. 2024-25లో 6.6 శాతం వృద్ధి ఉండొచ్చని ఆర్‌బీఐ ఇటీవల అంచనా వేసింది. వీటితో ఎస్అండ్‌పీ అంచనాలు పోల్చితే ప్రస్తుత, వచ్చే ఆర్థిక సంవత్సరంలో గొప్ప ఆశాజనక వృద్ధి రేటు కానరాకపోవడం ఆందోళనకరం.

ద్వితీయార్థంలో అమెరికాలో మాంద్యం..!



వాషింగ్టన్ : ప్రస్తుత ఏడాది ద్వితీయార్థంలో అమెరికాలో ఆర్థిక మాంద్యం ప్రభావాలు పెరగొచ్చని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. వాణిజ్య టారిఫ్‌ల ఉద్రిక్తతలు, ద్రవ్య సర్దుబాట్ల పర్యవసానాలతో ఇన్వెస్టర్లు, విధాన నిర్ణేతలు సతమతమవుతున్నారని బ్లూమ్‌బర్గ్ ఓ రిపోర్ట్‌లో పేర్కొంది. ఈ నేపథ్యంలో యూఎస్ మార్కెట్‌లో రానున్న రోజుల్లో ఒడిదుడుకులు ఎదురవుతాయని మెజారిటీ ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. మాంద్యాన్ని ఎదుర్కోవడానికి ప్రభుత్వ వ్యూహాత్మక ఆర్థిక జోక్యాలు అవసరమని సూచిస్తున్నారు. ఆర్థిక కార్యకలాపాలు మందగించడంతో 2025 మార్చి త్రైమాసికంలో జీడీపీ వృద్ధి తగ్గొచ్చని హెచ్చరిస్తున్నారు. మార్చి త్రైమాసికంలో త్రైమాసికంలో యూఎస్ జీడీపీ వృద్ధి 1.4 శాతానికి పరిమితమయ్యింది. 2024 చివరి మూడు నెలల్లోని 2.3 శాతం వృద్ధితో పోల్చితే చాలా మందగించింది. వాణిజ్య లోటు పెరగడం, వినియోగదారుల వ్యయం మందగించడం, శీతాకాల కార్యకలాపాలు ఆర్థిక వ్యవస్థకు ప్రతికూలంగా మారాయని నిపుణులు పేర్కొంటున్నారు. దిగుమతులు పెరగడం, ఎగుమతులు స్తంభించడంతో వాణిజ్య లోటు రికార్డు స్థాయికి చేరుకుంది. ఒక్క జనవరి 2025లోనే వస్తు, సేవల వాణిజ్య లోటు 131.4 బిలియన్ డాలర్లుగా నమోదయ్యింది. మందగమనం భయాలతో అమెరికా పౌరులు విచక్షణ, అచీతూచి కొనుగోళ్లు చేస్తున్నారు. చాలా కుటుంబాలు అత్యవసరం కాని కొనుగోళ్ల కంటే అవసరాలకు ప్రాధాన్యత ఇస్తున్న విషయాన్ని నిపుణులు గుర్తు చేస్తున్నారు.

ఎంఎస్ ధోని, సాక్షి సింగ్ ధోనిలతో జతకట్టిన గార్నియర్ బ్లాక్ నేచురల్స్



హైదరాబాద్: గ్రీన్ బ్యూటీలో ప్రపంచ అగ్రగామి అయిన గార్నియర్ రూపొందించిన హెయిర్ కలర్స్ లో భారతదేశంలోనే మొట్టమొదటి ఆవిష్కరణ అయిన గార్నియర్ బ్లాక్ నేచురల్స్, భారతదేశంలో అత్యంత విశ్వసనీయ బ్రాండ్లలో ఒకటైన గార్నియర్ తో హెయిర్ కలర్స్ పై నమ్మకాన్ని నెలకొల్పడంలో కొత్త పుంతలు తొక్కే ప్రచారం కోసం భారత క్రికెట్ దిగ్గజం మహేంద్ర సింగ్ ధోని మరియు అతని భార్య సాక్షి సింగ్ ధోనితో తన అనుబంధాన్ని ప్రకటించింది. తన నిష్కపటమైన నాయకత్వం, నిష్కపటమైన ప్రసంగం మరియు నిరంతరం అభివృద్ధి చెందుతున్న లుక్స్‌తో ఎల్లప్పుడూ సరైన నిర్ణయం తీసుకుంటానని తనను నమ్మే అభిమానులను ధోని గెలుచుకున్నట్లే, గార్నియర్ బ్లాక్ నేచురల్స్ కూడా దశాబ్ద కాలంగా లక్షలాది మంది భారతీయుల జీవితాలను స్పృశిస్తూ, వారి సహజంగా కనిపించే జుట్టు రంగుకు రహస్యంగా మారింది.

"మార్డ్" నుండి "అడ్మీ" వరకు పురుషుల అవసరాలెన్నో ఏఎసిసిఐ నివేదిక

హైదరాబాద్: అడ్వర్టైజింగ్ స్టాండర్డ్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాస్ అకాడమీ, అన్ స్టీరియో టైప్ అలయన్స్ మరియు నాలెడ్జ్ పార్ట్నర్స్ రిలిజియస్ బ్రాండ్ సహకారంతో, ఈ రోజు "మానిఫెస్ట్: మాస్కులినిటీస్ బియాండ్ ది మాస్క్ ఇన్స్కేప్ ఇన్ సొసైటీ మరియు ల్యాండ్ స్కేప్ ఎగ్జామినేషన్ వాల్యూంస్" నివేదికను ఆవిష్కరించింది. మీడియా. ఐసీఏఎస్ గ్లోబల్ డైలాగ్స్ సమ్మిట్ సందర్భంగా ఏఎస్‌సీఐ అకాడమీ యొక్క గ్లోబల్ అడ్డాలో విడుదల చేయబడింది, ఈ అధ్యయనం పురుషుల వర్ణన కోసం మరింత సూక్ష్మమైన మరియు విభిన్న మార్గాల కోసం పిలుపునిచ్చింది. డియాజియో, హిందుస్తాన్ యూనిలివర్ మెండెలెజ్, నెస్లే, సిప్లా హెల్త్, కోకా-కోలా, కోల్ గేట్, గేమ్స్ 24X7, పెప్సికో, పి&జి, కెన్వ్యూ, బజాజ్ ఆటో మరియు డ్రీమ్ స్పోర్ట్స్ మద్దతుతో ఏఎస్ సిఐ అకాడమీలో థాట్ లీడర్షిప్ వర్తో ఈ అధ్యయనం భాగం. అయ్యాయి. ఏఎస్ సిఐ సెక్రటరీ జనరల్ మరియు సిఈఓ మనీషా కపూర్ మాట్లాడుతూ, "ప్రకటనలలో ప్రగతిశీల ప్రాతినిధ్యాలను పెంపొందించడంలో ఏఎస్ సిఐ దీర్ఘకాల నిబద్ధతపై ఆధారపడి, ఈ నివేదిక మగవారి యొక్క మనోహరమైన మరియు తరచుగా సంక్లిష్టమైన ప్రపంచాన్ని పరిశోధిస్తుంది.

ఏసీ డీల్స్‌పై ఫ్లిప్కార్ట్ నూతన ప్రచారం

హైదరాబాద్: భారతదేశ స్వదేశీ ఇ కామర్స్ ప్లాట్ఫామ్ అయిన ఫ్లిప్కార్ట్ తీవ్రమైన వేసవి వేడిని ఎదుర్కోవడానికి సాటిలేని ఆఫర్లను మిళితం చేసి 'ఏసి డీల్స్ సో గుడ్, ఇండియా రహేగా కూల్' అనే కొత్త ప్రచారాన్ని ప్రారంభించింది. 22 ఫీట్ ట్రైబల్ వరల్డ్వైడ్ ఆధ్వర్యంలో ఫ్లిప్కార్ట్ ప్రచారం రూపొందించినట్లు ఫ్లిప్కార్ట్ మీడియా విభాగ హెడ్ ప్రతీక్ శెట్టి అన్నారు. ఎయిర్ కండిషనర్లు, ఫ్యాన్లు, కూలర్లు వంటి చల్లదనపు పరిష్కారాలు వేసవి వేడి, చికాకుల నుండి ఉపశమనాన్ని ఎలా అందిస్తాయో ఈ ప్రచారం వెల్లడిస్తుందన్నారు. ఈ ప్రచారం మార్చి 26 నుంచి 31 వరకు జరిగే ఫ్లిప్కార్ట్ కూలింగ్ డేస్తో పాటుగా జరుగుతుందన్నారు. ఈ ప్రచారంలో భాగంగా రూ.26,490 నుండి ప్రారంభమయ్యే ఎయిర్ కండిషనర్లు, రూ.1,999 నుండి ప్రారంభమయ్యే విద్యుత్ ఆదా చేసే ఫ్యాన్లు రూ.3,999 నుండి ప్రారంభమయ్యే కూలర్ల వంటి ఉత్పత్తులను అందిస్తున్నామన్నారు.

వెనిజులాపై ట్రంప్ కన్నెర్ర

ఆ దేశం నుంచి చమురు, గ్యాస్ కొంటే పాతిక శాతం సుంకం విధిస్తానని బెదిరింపు ● భారత్‌పై ప్రభావం పడుతుందంటున్న నిపుణులు

వాషింగ్టన్ : వెనిజులాపై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ కన్నెర్ర చేశారు. ఆ దేశం నుంచి చమురు, గ్యాస్ దిగుమతి చేసుకునే ఏ దేశం పైన అయినా సరే ఇరవై ఐదు శాతం సుంకం విధిస్తానని ప్రకటించారు. అమెరికా శత్రు దేశాలతో పాటు మిత్ర దేశాలపై కూడా ట్రంప్ వాణిజ్య యుద్ధాన్ని ముమ్మరం చేసిన విషయం తెలిసిందే. 'అమెరికా పట్ల వెనిజులా చాలా శతృత్వ ధోరణితో వ్యవహరిస్తోంది. కాబట్టి ఆ దేశం నుండి చమురు లేదా గ్యాస్ కొనుగోలు చేసే ఏ దేశమైనా అమెరికాతో వాణిజ్యం నెరిపితే ఇరవై ఐదు శాతం సుంకం చెల్లించాల్సిందే' అని ట్రూత్ సోషల్ నెట్‌వర్క్‌లో ట్రంప్ స్పష్టం చేశారు. ట్రంప్ హెచ్చరికలు భారత్‌పై ప్రభావం చూపుతాయని మార్కెట్ నిపుణులు అభిప్రాయపడ్డారు.



2023 డిసెంబరులోనూ, 2024 జనవరిలోనూ వెనిజులా నుండి ముడి చమురు కొనుగోలు చేసిన దేశాలలో భారత్‌దే మొదటి స్థానం. ఆ దేశం నుండి భారత్ 22 మిలియన్ బ్యారల్స్ చమురును దిగుమతి చేసుకుంది. మన దేశం కొనుగోలు చేస్తున్న మొత్తం ముడి చమురులో ఇది ఒకటిన్నర శాతం. 2023 డిసెంబరులో భారత్ రోజుకు సుమారు 1,91,600 బ్యారల్స్ చమురును దిగుమతి చేసుకుంది. రిలయన్స్ ఇండస్ట్రీస్ రోజుకు 1,27,000 బ్యారల్స్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ) 37,000 బ్యారల్స్, హెచ్‌పీసీఎల్-మిట్టల్ ఎనర్జీ 28,000 బ్యారల్స్ దిగుమతి చేసుకున్నాయి. గత సంవత్సరం జనవరిలో భారత్ దిగుమతులు రోజుకు 2,54,000 బ్యారల్స్‌కు పెరిగాయి. వెనిజులా చేసిన మొత్తం ఎగుమతులలో ఇది దాదాపు సగం.

ట్రూత్ సోషల్ వేదికలో ట్రంప్ నూతన టారిఫ్‌ను ప్రకటిస్తూ 'అధ్యక్షుడు డొనాల్డ్ జే ట్రంప్ ఈ రోజు ఓ ప్రకటన చేస్తున్నారు. వెనిజులాపై అమెరికా రెండో దఫా టారిఫ్‌ను విధిస్తోంది. ఇందుకు అనేక కారణాలు ఉన్నాయి. వెనిజులా ఉద్దేశపూర్వకంగా, మోసపూరితంగా వేలాది మంది నేరస్థులను రహస్యంగా అమెరికాకు పంపుతోంది. వీరిలో చాలా మంది హంతకులు. వారు హింసాత్మక స్వభావం కలిగిన వారు. అమెరికాకు వెనిజులా పంపుతున్న ముఠాలలో ట్రెన్ డీ అరాగువా ఒకటి. అది ఓ విదేశీ ఉగ్రవాద సంస్థ. వారిని వెనిజులాకు తిప్పి పంపే ప్రయత్నంలో ఉన్నాం. అది చాలా పెద్ద పని. పైగా అమెరికా విషయంలో వెనిజులా శత్రుభావంతో వ్యవహరిస్తోంది' అని ఆరోపించారు. కాబట్టి వెనిజులా నుండి చమురు లేదా గ్యాస్ కొనుగోలు చేసే ఏ దేశమైనా అమెరికాతో వాణిజ్యం కొనసాగించాలంటే ఇరవై ఐదు శాతం సుంకాన్ని విధిగా చెల్లించాల్సిందేనని స్పష్టం చేశారు. డాక్యుమెంటేషన్ ప్రక్రియను పూర్తి చేసి వచ్చే నెల 2వ తేదీ నుండి సుంకాలు విధిస్తామని పునరుద్ఘాటించారు. ఆ రోజు అమెరికాలో విముక్తి దినోత్సవాన్ని జరుపుకుంటామని ట్రంప్ చెప్పుకొచ్చారు.

త్వరలో ఫీజు రెగ్యులేటరీ కమిటీ

- ప్రభుత్వ విద్యా సంస్థల్లో విద్యార్థుల సంఖ్య తగ్గడం ఆందోళనకరం
- రూ.11,600 కోట్లతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలలు
- విద్యా శాఖ పద్దులపై మంత్రి దామోదర రాజనర్సింహ

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

త్వరలో ఫీజు రెగ్యులేటరీ కమిటీ ఏర్పాటు చేస్తామని వైద్యారోగ్య మంత్రి, దామోదర రాజనర్సింహ ముఖ్యమంత్రి తరుపున వెల్లడించారు. మంగళవారం శాసనసభలో విద్యాశాఖ బడ్జెట్ పద్దుపై ఆయన సమాధానమిచ్చారు. విద్య మానవ సమాజ గుణాత్మక పురోగతికి దోహదం చేస్తుందన్నారు. ఏడెనిమిదేండ్లుగా ప్రభుత్వ విద్యా సంస్థల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుతోందన్నారు. 662 రెసిడెన్షియల్ స్కూళ్లు అద్దెభవనాల్లో నడుస్తున్నాయని చెప్పారు. సుమారు 2 లక్షల మంది విద్యార్థులు అరకొర వసతులతోనే చదువుకుంటున్నారని వివరించారు. తల్లిదండ్రులు భయపడుతూ ప్రభుత్వ పాఠశాలలకు పంపించే పరిస్థితి ఉండకూడదని చెప్పారు. అందుకే అన్ని పాఠశాలల్లో అవసరమైన దిద్దుబాటు చర్యలు ప్రారంభించామన్నారు. విశాల తరగతి గదులు, ల్యాబ్‌లు, మంచి నీటి వసతి, క్లీన్ వాష్ రూమ్స్ అందుబాటులోకి తీసుకోస్తామన్నారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లను 11,600 కోట్లతో ఏర్పాటు చేయబోతున్నామని చెప్పారు. ఆకునూరి మురళి నేతృత్వంలో ఎడ్యుకేషన్ కమిషన్ వేశామన్నారు. కమిషన్ సూచనల మేరకు విద్యా వ్యవస్థను బాగుచేస్తామని తెలిపారు. మహిళా వర్సిటీకి చాకలి ఐలమ్మ పేరు, తెలుగు వర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరు పెడతామన్నారు. 12 యూనివర్సిటీలకు వీసీలను నియమించామని తెలిపారు. ఆయా యూనిర్సిటీల్లో కొత్త కోర్సులను ప్రవేశ పెట్టామన్నారు. విద్యార్థుల్లో స్కిల్స్ పెంచేందుకు, ఎంఎన్‌సీ కంపెనీలు, విదేశీ వర్సిటీలతో ఒప్పందం చేసుకున్నాయని వివరించారు. కాంగ్రెస్ ఏర్పడిన తర్వాత ఆరువేల పాఠశాలలు మూతపడ్డాయనేది అవాసవమన్నారు. విద్యా ప్రమాణాలు పెంచాలనేదే మా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. రైట్ టూ ఎడ్యుకేషన్ అనేది మన హక్కు అని పేర్కొన్నారు. గత పదేండ్లలో 8 లక్షల వరకు విద్యార్థులను తగ్గారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 734 రెసిడెన్షియల్ స్కూళ్లు వచ్చాయని తెలిపారు. అలాగే 600 వందల గురుకులాలు అద్దె భవనాల్లో ఉన్నాయని చెప్పారు. గత ప్రభుత్వ తీరు వల్ల దాదాపు 2 లక్షల మంది పిల్లలకు సౌకర్యాలు లేవని విమర్శించారు. యూనివర్సిటీల్లో డిటేన్షన్, డ్రాప్ అవుట్స్ మల్టిపుల్ ఎంట్రీస్, మల్టిపుల్ ఎగ్జిట్స్ కామన్ సిలబస్, తదితర అంశాలపై చర్చించేందుకు కమిటీ వేశామన్నారు. ఉర్దూ టీచర్ పోస్టులను భర్తీ చేస్తామన్నారు. ట్రైప్ రైటింగ్ కోర్సులపై చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు.

వివేక్ అన్న..కంగ్రాట్స్ !

- ముందస్తు శుభాకాంక్షలు చెప్పిన మల్లారెడ్డి

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్




అసెంబ్లీ లాబీలో మంగళవారం ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. మాజీ మంత్రి మల్లారెడ్డి చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామికి ఎదురు పడ్డారు 'వివేక్ అన్న కంగ్రాట్స్..మంత్రి పదవి వస్తుందని తెలిసింది..అంటూ ఆత్మీయ ఆలింగనం చేసుకుంటూ పలకరించారు. పక్కనే ఉన్న మక్తల్ ఎమ్మెల్యే వాకాటి శ్రీహరికి కూడా కంగ్రాట్స్ అంటూ అభినందనలు చెప్పారు. వివేక్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ మొత్తానికి సాధించారు, సీఎం, డిప్యూటీ సీఎం కంటే ముందే ఢిల్లీ వెళ్లొచ్చారు అన్నారు. వెంటనే వివేక్ నవ్వుతూ నేను వేరే పని మీద వెళ్లాను అంటూ స్పందిం చారు. రాష్ట్రంలో వివేక్, కోమటిరెడ్డి కుటుంబాల హడావిడి మాత్రమే నడు స్తున్నదని మల్లారెడ్డి తిరిగి వ్యాఖ్యానించారు. కేసీఆర్, మల్లారెడ్డి కుటుం బాలది కూడా నడుస్తున్న దని చిరునవ్వులు చిందిస్తూ వివేక్ చెప్పారు. ఇప్పుడు మాది నడవడం లేదని మల్లారెడ్డి అందుకుగా ప్రతిగా వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. అసెంబ్లీ ప్రాంగణంలోని ఎమ్మెల్యేల ఎంట్రీ పాయింట్ దగ్గర పలువురితో చొరవగా మాట్లాడుతూ మల్లారెడ్డి హడావిడి చేశారు.

నూతన పర్యాటక విధానం తెచ్చాం

- ఈ రంగాన్ని పదేండ్లుగా బీఆర్ఎస్ నిర్లక్ష్యం చేసింది : పర్యాటక శాఖ పద్దుపై మంత్రి జూపల్లి కృష్ణారావు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్



పదేండ్లపాటు పర్యాటక రంగాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నూతన టూరిజం విధానాన్ని రూపొందించిందని వెల్లడించారు. మంగళవారం శాసనసభలో పర్యాటక శాఖ పద్దులపై ఆయన మాట్లాడారు. రానున్న ఐదేండ్లలో పర్యాటక రంగంలో రూ.15వేల కోట్ల పెట్టుబడులను తీసుకొస్తామని వివరించారు. మూడు లక్షల మందికి అదనపు ఉపాధి అవకాశాలను లు కల్పిస్తామని తెలిపారు. దేశీయ, అంతర్జాతీయ పర్యాటకుల్ని ఆకర్షించడంలో దేశంలో తొలి ఐదు స్థానాల్లో తెలంగాణ రాష్ట్రాన్ని నిలబెడతామని వివరించారు. బోటింగ్, హరిత హెూటల్స్, వాటర్ స్పోర్ట్స్, రోప్‌వే, వెల్‌నెస్ సెంటర్లు, ఎకో టూరిజం, థీమ్ పార్కులు, సస్పెన్షన్ బ్రిడ్జి, గ్లో గార్డెన్స్, మ్యూజికల్ ఫౌంటెంట్స్, 3డీ ప్రొజెక్షన్ మ్యాపింగ్, సౌండ్ అండ్ లైట్ షో మొదలైన వాటిని ఆయా పర్యాటక కేంద్రాల్లో ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్టు తెలిపారు. గత ప్రభుత్వం పదేండ్ల కాలంలో రూ. 243 కోట్లు ఖర్చు చేయగా, అందులో ఒక సిద్దిపేటలోనే రూ. 51 కోట్లు ఖర్చు చేసిందని విమర్శించారు. పర్యాటక అభివృద్ధిలో భాగంగా తమ ప్రభుత్వం వివిధ పనుల కోసం రూ.125 కోట్ల నిధులను మంజూరు చేసిందని తెలిపారు. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో మొత్తం 43 హెూటల్స్, 32 రెస్టారెంట్లు ఉన్నాయని గుర్తు చేశారు. వీటిలో 23 హెూటల్స్, ఒక రెస్టారెంట్ టూరిజం కార్పొరేషన్ నిర్వహిస్తున్నదనీ, 16 హెూటల్స్, 17 రెస్టారెంట్లు ప్రయివేటు భాగస్వామ్యంతో నిర్వహిస్తున్నారని తెలిపారు. పర్యాటకులను ఆకర్షించేందుకు హైదరాబాద్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రతిపాదనలు రూపొందించామని తెలిపారు. బాపు ఘాట్ వద్ద అభివృద్ధికి పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ప్రణాళికలు రూపొందించనున్నట్టు వివరించారు. లండన్ ఐ తరహాలో జాయింట్ అబ్సర్వేషన్ వీల్ ఏర్పాటు చేయాలనే ఆలోచన ఉందన్నారు. ఫ్యూచర్ సిటీలో గోల్ఫ్ కోర్స్, జాతీయ, అంతర్జాతీయ సమావేశాల నిర్వహణకు 20 వేల మంది సామర్థ్యంతో ముంబాయిలోని జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్ తరహాలో ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రియో కార్నివాల్ ఫెస్టివల్ తరహాలో హైదరాబాద్ కార్నివాల్ ఏర్పాటు చేసే దిశగా ఆలోచన చేస్తున్నామన్నారు. మద్యం ద్వారా ఆదాయాన్ని పెంచుకునే ఆలోచన ప్రభుత్వానికి లేదన్నారు. కొన్ని నిబంధనలను అమలు చేయడం ద్వారా కొంత ఆదాయం వస్తున్నదని వివరించారు.

రాష్ట్రంలో పెరిగిన విద్యుత్ డిమాండ్

- ఈనెల 20న 17,162 మెగావాట్ల గరిష్ట స్థాయి నమోదు
- వివరాలు వెల్లడించిన తెలంగాణ విద్యుత్ శాఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ గణనీయంగా పెరిగిందని ఆ శాఖ తెలిపింది. ఈ నెల 20వ తేదీ సాయంత్రం 4:39 గంటలకు, తెలంగాణలో విద్యుత్ డిమాండ్ గరిష్ట స్థాయికి (17,162 మెగావాట్లు) చేరుకుంది, ఇది రాష్ట్ర చరిత్రలోనే అత్యధికం. గత ఆర్థిక సంవత్సరం (2023-24)లో గరిష్ట డిమాండ్ 15,623 మెగావాట్లుగా నమోదైంది అలాగే రోజువారీ విద్యుత్ వినియోగం కూడా 331.161 మిలియన్ యూనిట్లకు చేరింది. గత మూడు యాసంగి సీజన్లలో విద్యుత్ వినియోగం భారీగా పెరిగింది. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాల్లో 12 నుంచి 59.36 శాతం పెరిగింది. వేసవిలో పెరిగిన వినియోగం, వ్యవసాయ రంగంలో 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా తదితర కారణాలతో విద్యుత్ వినియోగం పెరిగిందని విద్యుత్ శాఖ వెల్లడించింది. తెలంగాణ విద్యుత్ పంపిణి సంస్థ పరిధిలో విద్యుత్ అంతరాయాలు 24.01 శాతం తగ్గగా, రాష్ట్రము మొత్తం మీద 23.64 శాతానికి తగ్గాయిన పేర్కొంది. సిబ్బంది, అధికారులు నిబద్ధతతో పని చేయడంతోనే ఎలాంటి అంతరాయం లేకుండా రాష్ట్ర ప్రజలకు నాణ్యమైన విద్యుత్‌ను అందించగలుగుతున్నామని దక్షిణ విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మెన్ ముషారఫ్ ఫరూఖి తెలిపారు.

బీఆర్ ఎస్ పాలనలో రెండు దశాబ్దాలు వెనక్కి విద్యా వ్యవస్థ

- 75 శాతం యూనివర్సిటీల పోస్టులు ఖాళీ
- మా ప్రభుత్వం డైట్ చార్జీలను పెంచింది : కాంగ్రెస్ సభ్యులు మేడిపల్లి సత్యం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్



బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో విద్యా వ్యవస్థ రెండు దశాబ్దాలు వెనక్కి పోయిందని కాంగ్రెస్ సభ్యులు మేడిపల్లి సత్యం విమర్శించారు. 82 శాతం ఐదో తరగతి పిల్లలు కనీసం రెండో తరగతి పాఠ్యపుస్తకాలు చదవలేని పరిస్థితిలో ఉన్నారనీ, ఎనిమిదో తరగతి పిల్లలకు గణితంలో బేసిక్స్ కూడా రావట్లేదని పలు సర్వే సంస్థలు ఎత్తిచూపిన విషయాన్ని సభలో ప్రస్తావించారు. మంగళవారం శాసనసభలో విద్యాశాఖ పద్దు చర్చలో భాగంగా ఆయన మాట్లాడుతూ...ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం పూర్తయిన తర్వాత డ్రాపౌట్స్ సంఖ్య జాతీయ స్థాయిలో 13.2 శాతం ఉండగా తెలంగాణలో అది 22.1 శాతం ఉండటం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. పదేండ్లుగా చైతన్య, నారాయణ విద్యాసంస్థల కోసం ప్రభుత్వ విద్యావ్యవస్థను బీఆర్ఎస్ సర్కారు గాలికొదిలేసిందని విమర్శించారు. డీఈఓ, ఎంఈఓ పోస్టులు ఖాళీగా ఉండటాన్ని ఎత్తిచూపారు. యూనివర్సిటీ సిబ్బంది నియామకాల్లేవనీ, 75 శాతం పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెప్పారు. ఓయూలో సైకాలజీ, సోషియాలజీ, తదితర విభాగాలు మూసేసే దశలో ఉన్నాయని వాపోయారు. తమ ప్రభుత్వం రాగానే విద్యా వ్యవస్థను గాడిలో పెట్టే చర్యలు తీసుకున్నదనీ, అందులో భాగంగానే డీఎస్సీ ద్వారా టీచర్ పోస్టులను భర్తీ చేసిందని తెలిపారు. అదే సమయంలో టీచర్లకు బదిలీలు, ప్రమోషన్లను కల్పించిన విషయాన్ని గుర్తు చేశారు. స్కిల్ యూనివర్సిటీ ద్వారా విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంచుతున్నామని చెప్పారు. టీఆర్ఎస్ నాయకులకు చెందిన అద్దె భవనాల్లో కొనసాగుతున్న గురుకులాలకు సొంత భవనాలను కట్టిస్తున్నామని తెలిపారు. డైట్‌చార్జీలను 40 శాతం, కాస్మోటిక్ చార్జీలను 200 శాతానికిపైగా పెంచిన విషయాన్ని గుర్తు చేశారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఎయిడెడ్ పాఠశాలపై ప్రయివేటు వారి ఆధిపత్యం పెరిగిందనీ, ఆ స్కూళ్ల భవనాలు వారి చేతుల్లోకి వెళ్లిపోతున్న తీరును వివరించారు. రాష్ట్రంలో కోచింగ్ సెంటర్లపై నియంత్రణ తేవాల్సిన ఆవశ్యకతను నొక్కిచెప్పారు.

పోడు భూములకు సాగు సౌకర్యాలు కల్పించాలి : కోరం కనకయ్య

పోడు భూము సాగుచేసుకుంటున్న గిరిజనులకు, ఆదివాసీలకు కనీస సౌకర్యాలు కల్పించాలని కాంగ్రెస్ సభ్యులు కోరం కనకయ్య కోరారు. బోర్లు వేసుకునేందుకు ఐటీడీఏ అనుమతులు ఇచ్చినా..అటవీశాఖ అధికారులు అడ్డుకుంటున్న తీరును సభా దృష్టికి తీసుకొచ్చారు. విద్యుత్ లైన్లను వేసుకుంటే తొలగిస్తున్నారని వాపోయారు. సొంత ఖర్చుతో విద్యుత్ లైన్లు వేసుకుంటున్న పోడుసాగుదారులను అడ్డుకోవద్దని విన్నవించారు. పోడు సాగుదారులకు వారసత్వ హక్కు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

హిందూ భక్తుల కోసం చార్‌దామ్ యాత్ర పథకం తేవాలి : బీజేపీ సభ్యులు ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా

ముస్లింల కోసం అమలవుతున్న హజ్‌యాత్ర పథకం మాదిరిగానే హిందూ భక్తుల కోసం చార్‌దామ్ యాత్ర పథకం తేవాలని బీజేపీ సభ్యులు ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతి నియోజక వర్గం నుంచి ఏటా 500 మందికి చార్‌దామ్ యాత్ర సౌక ర్యం కల్పించాలని కోరారు. రాష్ట్రంలో దేవాల యాల పరిరక్ష ణ కోసం ప్రత్యేక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఏడాది కాలంలో తెలంగాణలో వందకుపైగా దేవాలయా లపై దాడులు జరిగాయని తెలిపారు. ఆ ఆలయాలను పున:ప్రతిష్ఠించే బాధ్యతను రాష్ట్ర సర్కారే తీసుకోవాలని విన్నవించారు. కుంటాల వాటర్స్ పాల్స్ దగ్గర కనీస సౌకర్యాలు కల్పిస్తే అక్కడకు వెళ్లే టూరిస్టుల సంఖ్య మరింత పెరుగుతుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన టూరిజం పాలసీని సమర్థిస్తున్నట్టు ప్రకటించారు.

సాయుధ బలగాలకు ఎస్బీఐ ఉద్యోగుల భారీ విరాళం

నవతెలంగాణ- హైదరాబాద్

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) హైదరాబాద్ సర్కిల్ ఉద్యోగులు రూ.37.16 లక్షలను సాయుధ బలగాల ఫ్లాగ్ డే ఫండ్‌కు అందజేశారు. కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద ఈ మొత్తం విలువ చేసే చెక్కును గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు తమ ఉద్యోగుల తరపున ఎస్బీఐ హైదరాబాద్ సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ రాజేష్ కుమార్ అందజేశారు. ఆర్మ్డ్ ఫోర్సెస్ ఫ్లాగ్ డే ఫండ్‌కు జిష్ణుదేవ్ వర్మ చైర్‌పర్సన్‌గా ఉన్నారు. ఎస్బీఐ ఉద్యోగుల తరహాలోనే ఇతర పౌరులు విరాళలను అందించాలని జిష్ణుదేవ్ పేర్కొన్నారు. సాయుధ బలగా లు, అందులోని మాజీలకు, భర్తలను కోల్పోయిన వితంతువుల కుంటుంటాల సంక్షేమం కోసం ఎస్బీఐ చేస్తున్న సాయం గొప్పదని ప్రశంసించారు.

చట్టంలోని లొసుగులను ఎత్తిచూపే 'దుపట్ట కిల్లర్'

హైదరాబాద్ : 'ది దుపట్ట కిల్లర్' డాక్యుమెంటరీ న్యాయ వ్యవస్థలోని లొసుగులను ఎలా దుర్వినియోగం చేస్తున్నారో ఎత్తి చూపుతుందని డాక్యుబే తెలిపింది. గోవాకు చెందిన సీరియల్ కిల్లర్ మహానంద్ నాయక్ పతనమైన కథ లోతులను వివరిస్తుందని పేర్కొంది. ఈ డాక్యుమెంటరీ డాక్యుబేలో స్ట్రీమింగ్ అవుతోందని తెలిపింది. "16 మంది మహిళలను హత్య చేసిన ఆరోపణలను ఎదుర్కొని రెండు నేరాల్లో మాత్రమే శిక్ష పడిన మహానంద్ నాయక్ కథ ఇది. ఇప్పటికీ అతడికి విడుదలయ్యే అవకాశాలు ఉన్న నేపథ్యంలో ఈ డాక్యుమెంటరీ న్యాయ వ్యవస్థలోని లొసుగులను ఎలా దుర్వినియోగం చేస్తున్నారో ఎత్తి చూపుతుంది. అలాగే బాధితుల కథలు, సంవత్సరాలుగా చట్టాన్ని తప్పించుకుని తిరుగుతున్న హంతకుడి భయానక మనస్తత్వాన్ని చూపిస్తుంది. జగ్గర్నాట్ ప్రొడక్షన్స్ ఆధ్వర్యంలో, సమర్ ఖాన్ నిర్మాణంలో పాట్రిక్ గ్రాహమ్ దర్శకత్వం వహించిన ది దుపట్టా కిల్లర్ గతంలో ఎప్పుడూ చూడని లోతైన విశ్లేషణను అందిస్తుంది." అని డాక్యుబే పేర్కొంది.

దేశంలో జాన్సన్ & జాన్సన్ కొత్త ఇంట్రాకోక్యులర్ లెన్స్ పరిచయం చేసింది

హైదరాబాద్: కంటి ఆరోగ్య సంరక్షణ రంగంలో ప్రపంచ అగ్రగామి అయిన జాన్సన్ & జాన్సన్, ప్రిస్బయోపియా ఉన్న వ్యక్తుల కోసం తమ రిఫ్రాక్టివ్ ఇంట్రాఆక్యులర్ లెన్స్, టెక్నిస్ ప్యూర్‌సీ ఇప్పుడు భారతదేశంలో అందుబాటులో ఉందని వెల్లడించింది. మోనోఫోకల్తో పోల్చినప్పుడు అధిక-శ్రేణి కాంట్రాస్ట్ , తక్కువ-కాంతి పనితీరుతో నిరంతరాయంగా, అధిక-నాణ్యత, దృష్టిని అందిస్తుంది.

"క్యాటరాక్ట్ సర్జరీ అనేది ప్రపంచవ్యాప్తంగా అత్యంత సాధారణ శస్త్రచికిత్స, ప్రతి సంవత్సరం 28 మిలియన్ లకు పైగా శస్త్ర చికిత్సలు జరుగుతాయి. కానీ 10-15% మంది రోగులు మాత్రమే ఆస్టిగ్మాటిజం , ప్రెస్బియోపియా సమస్యలను పరిష్కరించడానికి ప్రత్యేకంగా రూపొందించిన అధునాతన ఆప్టికల్ ఐఓఎల్ లను పొందుతున్నారు" అని జాన్సన్ & జాన్సన్ మెడ్‌టెక్, సర్జికల్ విజన్ ఇండియా & సౌత్ ఆసియా కంట్రీ మేనేజర్ బుర్జిన్ షహనా అన్నారు. "టెక్నిస్ ప్యూర్‌సీ ఐఓఎల్‌ను విడుదల చేయటం సంతోషంగా వుంది, ఇది సర్జన్లకు , భారతదేశంలో పెరుగుతున్న రోగులకు దృష్టి స్పష్టత అందించే ప్రీమియం ఐఓఎల్ అవకాశాలను అందిస్తుంది" అని అన్నారు.